# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 27, మార్చి 2024 | 16 పేజీలు


## సాధారణ డెలివరీలపై దృష్టి సారించండి

- 24/7 అత్యుత్తమ సేవలు అందించండి
- గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పించండి
- వడదెబ్బ నివారణకు చర్యలు తీసుకోండి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ప్రభాతవార్త: వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని, ముఖ్యంగా సాధారణ డెలివరీలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.



2లో...



### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 37

సహర్
ఉ॥ 04 : 58

# మార్మోగిన అయ్యప్ప శరణు ఘోష



2లో...

- అర్ధరాత్రి 12గంటలకు పడి ముట్టించిన.. ప్రణవ్, రాజేశ్వర్‌రావులు
- ఆశేషంగా తరలివచ్చిన భక్తజనం.. అడుగడుగున అయ్యప్ప స్వామికి నీరాజనం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడిగా.. హరిహార పుత్రిడిగా.. కలియుగ ప్రత్యేక్ష దైవంగా.. భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి 25వసంతాల ద్వితీయ పుష్కర మహాకుంభాభిషేక మహోత్సవాలు 5రోజుల పాటు అంబరాన్నంటే సంబరాలతో.. అడుగడుగున అయ్యప్ప స్వామికి భక్తుల నిరాజనాలతో మహోత్సవాలు సోమవారం అర్ధరాత్రి 12గంటల ప్రాంతంలో పడిపూజతో పరిసమాప్తం అయ్యాయి. చివరిరోజున ఉత్తర పాల్గుణి నక్షత్రం.. అయ్యప్ప స్వామి జన్మదినం.. శ్రీ మహాలక్ష్మిదేవి జన్మదినం.. శ్రీ సుబ్రహ్మణ్య స్వామి జన్మదినం కావడంతో జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాన్ని కళ్లు మిరిమిట్లు కొలిపే విధంగా సప్తవర్ణాల పుష్పాలతో, విద్యుత్ దీపాలతో దేదివ్యమానంగా అలంకరించి, ఆదిదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.




2లో...

### యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను
# ప్రారంభించాలి

తాగు నీటి ఎద్దడి నివారించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : యాసంగి ధాన్యం వరి కోతల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాదికారులతో కలిసి ధాన్యం కొనుగోలు,వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళికపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



### నకిలీ పత్రాలు సృష్టించిన వారిపై
# కేసులు నమోదు



2లో...

కరీంనగర్ ప్రభాతవార్త: నకిలీ తప్పుడు పత్రాలతో భూములు ఆక్రమించి అమ్మిన వ్యక్తులపై, వారికి సహకరించిన వారిపై కరీంనగర్ రూరల్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

### సాగునీటి
# కష్టాలు

ఎండిన పంటను కాపాడుకునేందుకు రైతు భగీరథ ప్రయత్నాలు

ట్యాంకర్ల ద్వారా పొలానికి నీళ్లు సరఫరా

ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్న రైతు

చందుర్తి, ప్రభాతవార్త: మండుతున్న ఎండలతోపాటు సమయానికి ఎల్లంపల్లి గోదావరి నీరు రాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయి.

2లో...



## ఇసుక రవాణాలో నిబంధనలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఇసుక రవాణా వాహనాల తనిఖీ విస్తృతం చేయాలి
- రవాణా అధికారులతో సమీక్షించిన కలెక్టర్



8లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే ఇసుక రవాణా జరిగే విధంగా అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మార్మోగిన అయ్యప్ప శరణు ఘోష

మొదటి పేజీ తరువాయి..

పుష్కర కుంభాభిషేకాలలో భాగంగా సోమవారం రాత్రి 8గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు అయ్యప్ప స్వామికి పలు రకాల రెండు క్వింటాళ్ల పూవ్వులతో పుష్పాభిషేకం, మహాదివ్యపడిపూజ కార్యక్రమాలను శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతి స్వామి ఆశీస్సులతో.. ఆగమ ప్రతిష్ట నిపుణులు, జ్యోతి శాస్త్ర నిపుణులు బ్రహ్మశ్రీ సి వెంకటేష్ శర్మ గురుస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ, కేరళకు చెందిన రాజేష్ నంబూద్రిల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దివ్యపడిపూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జమ్మికుంట పట్టణ, పరిసర గ్రామాల ప్రజలతో పాటు ఇతర మండలాల నుండి సుమారు రెండు వేల మందికి పైగా అయ్యప్పస్వామి భక్తులు హాజరు కాగా, ముఖ్య అతిథులుగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒడితల ప్రణవ్‌బాబు, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, ప్రముఖ వ్యాపారి ముక్క శివకుమార్, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు జి రాజమౌళిలు హాజరయ్యారు. బ్రహ్మశ్రీ సి వెంకటేష్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో కేరళ సాంప్రదాయ తాంత్రిక పూజ విధానంలో గణపతిపూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ, మహాలక్ష్మిపూజ, అయ్యప్ప స్వామి అష్టోత్తర పూజలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి కళ్యాణాలు సన్నాయి వాయిద్యాల మధ్య అయ్యప్పస్వామి గీతాలను మహోన్నతంగా ఆలపించారు. మధ్యమధ్యలో అయ్యప్ప భక్తులు ఓం శ్రీ స్వామియే.. శరణం అయ్యప్ప.. అన్న శరణుఘోషతో దిక్కులు పిక్కటిల్లిపోయాయి. ఈ సందర్భంగా వెంకటేష్ గురుస్వామి హరిహరుల పుత్రుడైన అయ్యప్ప స్వామి జన్మహితివృత్తాన్ని భక్తులకు వివరించారు. అయ్యప్ప స్వామి జన్మదినం పురస్కరించుకుని కేరళ రాష్ట్రంలోని శబరిమలై మొదలుకుని, ఆ సేతు హిమాచలం భారతదేశంతో పాటు ప్రపంచదేశాలలోని 13వేల పైచిలుకు అయ్యప్ప స్వామి దేవాలయాలలో ఈ పవిత్రమైన పాల్గుణి నక్షత్రం పౌర్ణమి పర్వదినాన అయ్యప్ప స్వామి దివ్యపడిపూజలు జరగడం మానవాళికి శుభప్రదం అన్నారు. జమ్మికుంట ప్రాంత ప్రజల ఆశేషమైన దైవచింతన, అధ్యాత్మిక భావనలు కలిగి స్వామి వారి ఆలయంలో 25వసంతాలు పూర్తి చేయడం శుభసూచకం అన్నారు. ముక్కోటి దేవతల ఆలయాలకు పుట్టినిల్లుగా మారి జమ్మికుంట పట్టణ నలుమూలాల అన్ని దేవుళ్ల ఆలయాలు నిర్మితమై ఈహలోక స్వర్గంగా విరాజిల్లుతున్నాయని, ఈ ప్రాంత ప్రజల భక్తికి, భక్తపారవశ్యానికి దర్పణం అని వెంకటేష్ శర్మ కొనియాడారు. జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతాలు ఇక నిత్యం సుభిక్షంగా, సుఖ శాంతులతో ఈ ప్రాంతాల ప్రజలు పాడిపంటలు, పిల్ల పాపాలతో విరాజిల్లుతారని ఆయన ఆశీర్వాదించారు. అనంతరం ఒడితల ప్రణవ్‌బాబు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయ పడిపూజలో ఇన్ని ఘట్టాలు, ఇంత ఔనత్యం ఉంటుందని, తొలిసారిగా కళ్లతో చూసి, హాజరైన తన జీవితం ధన్యమైందన్నారు. చైర్మన్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ గత 5రోజులుగా కుంభాభిషేక మహోత్సవాలకు పీఠాధిపతులు, బ్రాహ్మణోత్తములు, పండితులు అందరు హాజరై జమ్మికుంట ప్రాంతాన్ని పునీతం చేసిన అందరికి మున్సిపాలిటీ పక్షాన పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆలయంలో రాజకీయాలకు, రాజకీయ పార్టీలకు, కులమతాలకు స్థానం లేదని, ఆలయానికి ఎంపి బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఒడితల ప్రణవ్ బాబులు హాజరై



స్వామివారికి కార్యక్రమాలకు హితోధికంగా సహకరించిన వారికి చేతులెత్తి నమస్కారించారు. ఆలయానికి ప్రత్యేక అతిథులుగా హాజరైన ఒడితల ప్రణవ్‌బాబు, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, అయ్యప్ప గురుస్వాముల చేతుల మీదుగా అర్ధరాత్రి 12గంటల ప్రాంతంలో స్వామి వారి 18 మెట్లకు పడిముట్టించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ 36సార్లు మాల ధరించిన సిరిమల్లె జయేందర్ గురుస్వామి మంగళహారతులను పదునెట్టాంబడికి హారతులు ఇచ్చి భక్తులకు అందజేసారు. ఆ తదుపరి ఆశేశంగా వచ్చిన అయ్యప్ప స్వాములను, భక్తులను, ప్రణవ్‌బాబు, రాజేశ్వర్‌రావులను వెంకటేష్ శర్మ 20నిమిషాల పాటు అయ్యప్ప స్వామి పేటతుల్లి ఆటలు ఆడించి, భక్తులను ఆనందోత్సవంలో పరమశింపజేసారు. ఆలయ ప్రాంగణంలోని సప్తవర్ణ పుష్పాలు, విద్యుత్ దీపాలు, అరటి దొప్పలు, మామిడి కొమ్మలు, కొబ్బరి మట్టలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గడిచిన 25సంవత్సరాలలో గతంలో ఏనాడు జరగనంత వైభోపేతంగా దివ్యపుష్కర మహాకుంభాభిషేక మహోత్సవాలను తిలకించడానికి కరీంనగర్ జిల్లాతో పాటు అఖిలభారత సేవాసమితి హైదరాబాద్ వారు చుట్టపక్కల జిల్లాల అయ్యప్ప దేవాలయాల కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై ఆశీస్సులు అందజేసారు. ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి మాట్లాడుతూ 25సంవత్సరాల ద్వితీయ పుష్కర కుంభాభిషేక మహోత్సవాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా, హితోధికంగా సహకారాలు అందించిన అయ్యప్ప భక్త సమాజానికి జమ్మికుంట పట్టణ, వ్యాపార, వాణిజ్య వర్గాలకు పేరుపేరున చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షలో ఉన్న ఎల్లారెడ్డి గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, ముక్కె వీరరాజు గురుస్వామి, ఎనిమిండ్ల రాజేంద్ర ప్రసాద్ గురుస్వామి, కంకణాల సురేందర్‌రెడ్డి గురుస్వామి, ప్రతాపరెడ్డి గురుస్వామి, వి మురళి గురుస్వామి, ఎ శ్రీధర్ గురుస్వామి, చిన్ని వెంకట్ రెడ్డి గురుస్వామి, సహార శ్రీనివాస్ గురుస్వామి, ఎదులాపురం అశోక్ గురుస్వామి, పి ప్రభాకర్ రావు గురుస్వామి, దామోదర్ గురుస్వామి, బ్రహ్మాజీ గురుస్వామి, శివ గురుస్వామి, వేణు గురుస్వామి, బొల్లం తిరుపతి గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, జయప్రకాష్ గురుస్వామి, దాసు గురుస్వామి, సాంబయ్య గురుస్వామి, మధు గురుస్వామి, బోనగిరి రాజేందర్ గురుస్వామిలతో పాటు వేలాదిమంది స్త్రీలు, పురుషులు, పిల్లలు, వృద్ధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ యాసంగి పంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వరికోతలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని,పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని,అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేయాలని,ఎక్కడా ప్రజా ప్రతినిధులు పాల్గొనవద్దని అన్నారు.ప్రతి జిల్లాలో వరికోతలననుసరించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు షెడ్యూల్ రూపొందించుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సిఎస్ తెలిపారు.యాసంగి పంట కొనుగోలుకు రాష్ట్రవ్యాప్తంగా 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని,ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా,టెంట్లు వంటి మౌళిక ఏర్పాట్లు చేయాలని సిఎస్ అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్లు,తేమ యంత్రాలు,వెయింగ్ యంత్రాలు,టార్పాలిన్లు,గన్ని బ్యాగులు సన్నద్ధం చేసుకోవాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,రైతులు ఎక్కడ తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదనే సందేశం రైతుల వద్దకు వెళ్లేలా అవగాహన కల్పించాలని,భారత ఆహార సంస్థ నిర్దేశించిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు,తేమ శాతంపై విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో వరిసాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని,ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.వానాకాలం 2023-24కు సంబంధించి సిఎంఆర్‌రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని,భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాదికారులు పర్యవేక్షించాలని,ప్రతి రోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంలో నడిచేలా చూడాలని,సిఎంఆర్ రా రైస్ డెలివరీపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ జిల్లాలో 409 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని,ఇందులో ఐకెపి 133,పాక్స్ 275,మెప్మా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం సిఎస్ త్రాగునీటిపై సమీక్ష నిర్వహిస్తూ,వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని,క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్నచిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,ప్రతి గ్రామం,మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని,త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు.జిల్లాలో త్రాగునీటి అవసరాల మేరకు బోరు బావులను,పాత త్రాగునీటి సరఫరా మోటార్లను పునరుద్దరించాలని,త్రాగునీటి సరఫరా నిమిత్తం అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని,ఎక్కడ నిధులకు ఆటంకం లేనందున అత్యంత ప్రాధాన్యతతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు.గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో ఉన్న త్రాగునీటి వ్యవస్థను ఒకసారి పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేయాలని తెలిపారు.త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధం కావాలని ప్లాన్ బి తయారు చేసుకోవాలని అన్నారు.ప్రతి మున్సిపాలిటీలో చివరి వార్డు,గ్రామాల్లో చివరి ప్రాంతం వరకు త్రాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని,త్రాగునీటి సరఫరాకు సంబంధించిన ప్రతి అంశాన్ని రోజు పర్యవేక్షించాలని,ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సత్వరమే చేయాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ తాగునీటిపై మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టామని ,448.36 లక్షలతో వివిధ పనులు చేపడుతున్నామని అన్నారు.జిల్లాలో 3975 బోర్‌వెల్స్ ఉండగా,764 మరమ్మత్తులు చేపడుతున్నామని,739 పనులు పూర్తి అయ్యాయని అన్నారు.191 పైప్‌లైన్ రిపేర్ గాను 163 పూర్తి అయ్యాయని,161 పంపు సెట్స్ మరమ్మత్తులకు గాను 149 పూర్తి అయ్యాయని తెలిపారు.కొత్తగా 371 మంజూరు కాగా 158 పనులు పూర్తి చేశామని,మిగితా 213 పనులు పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో సమావేశంలో డిఆర్డీవో సంపత్‌రావు,జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి,జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్,ఇంట్రా ఈఈ,గ్రిడ్ ఈఈలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలు సృష్టించిన వారిపై కేసులు నమోదు

మొదటి పేజీ తరువాయి..

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రెండు వేర్వేరు సంఘటనల్లో 9 మందిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. అందులో ఆకుల ప్రకాష్, పిట్టల రవీందర్‌ను కోర్టులో హాజరు పరచగా వారికి 14 రోజుల రిమాండ్ విధించడంతో జైలుకి తరలించినట్టు సీఐ తెలిపారు.

# సాగునీటి కష్టాలు

మొదటి పేజీ తరువాయి..

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో రుద్రంగి గ్రామానికి చెందిన కంటిరెడ్డి తన నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిలో వరి పంటను సాగు చేయగా, పంట పొట్ట దశలో భూగర్భ జలాలు అడుగంటడంతో రైతు పొలం ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతు కంటే రెడ్డి ట్యాంకర్లను ఏర్పాటు చేసి పొలానికి సాగునీటిని అందిస్తున్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతు తన పొలాన్ని కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నాడు. మరో 15 రోజులైతే పంట చేతికందే సమయానికి సాగునీరు లేక పంటలు కళ్ల ముందే ఎండిపోతుంటే రైతుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. ప్రతి రోజు 14 ట్యాంకర్ల ద్వారా నీటిని పొలానికి అందిస్తున్నారు. ఒక్కొక్క ట్యాంకర్‌కు 600 రూపాయలు వెచ్చించి పంటకు నీటిని రైతు కంటే రెడ్డి అందిస్తున్నారు. ఇప్పటి వరకు పంటకు సాగునీటిని అందించేందుకు 25వేలు ఖర్చు చేశారని, పంట చేతికందే వరకు మరో 25వేల ఖర్చు అవుతుందని రైతు తెలిపారు. చందుర్తి మండలంలో మిగతా గ్రామాల్లో కూడా భూగర్భ జలాలు అడుగంటడంతోపాటు గోదావరి జలాలు రాకపోవడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయి. ప్రస్తుతం కరువు పరిస్థితులు నెలకొనడంతో రైతుల పరిస్థితి దీనంగా తయారైంది. ట్యాంకర్ల ద్వారా సాగునీటిని అందిస్తూ పంటను కాపాడుకుంటున్న రైతులను చూసి ప్రజలు చలించిపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సాగునీటిని విడుదల చేయాలని, అలాగే పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# సాధారణ డెలివరీలపై దృష్టి సారించండి

మొదటి పేజీ తరువాయి..

మంగళవారం రామడుగు మండలం గుండి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంత మంది మహిళలు హాస్పిటల్‌కు వస్తున్నారు.. మందులు అందుబాటులో ఉన్నాయా.. సేవలందిస్తున్న తీరుతో పాటు తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ దవాఖానల్లో సకల వసతులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో ఎక్కువగా సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. గర్భిణీలకు పోషకాహారం తీసుకునే విధానంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. రక్తహీనత నివారణకు మహిళలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. గర్భిణులకు యోగా, హెల్త్ డైట్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు వైద్య పరంగా సేవలు చేయడం వరమని, మెరుగైన సేవలందిస్తే మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. స్టాఫ్ నర్స్, ఎంఎల్ హెచ్‌పీ డాక్టర్లను భర్తీ చేసి వైద్య సేవలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు వడదెబ్బకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఉపాధి హామీ కూలీలకు పని స్థలాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని సూచించారు. అదేవిధంగా పదో తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులకు పాఠశాలల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్ గది, ఇన్ పేషెంట్ గది, ఫార్మసీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మందులు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. మందులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వరి, గుండి పీహెచ్‌సీ వైద్యాధికారి గ్రీష్మన్య, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్‌లో దారుణం

**- భూ తగాదాలతో ఇద్దరు మహిళలు మృతి**

**భార్య ఆత్మహత్యకు కారణమని భావించి మరో మహిళ దారుణ హత్య**

**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి మండలం,కమలాపూర్ గ్రామంలో భూ తగాదాలతో ఇద్దరు మహిళలు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన పులి గంగన్న, పులి లక్ష్మయ్యల మధ్య కొంత కాలం నుండి భూతగాదాలు కొనసాగగా,పులి గంగన్న భార్య పులి రేనా(40) మంగళవారం తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.దాంతో తన భార్య ఆత్మహత్యకు పులి లసయ్య భార్య పద్మనే కారణమని భావించిన రేనా భర్త గంగన్న ఆవేశంతో పద్మ ఇంటికి వెళ్లాడు.ఇంట్లో ఉన్న పద్మపై ఉలితో దాడి చేయగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు.



# పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద డబ్బులు పట్టివేత

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా గంభీరావుపేట మండలం పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద నిర్వహించిన తనిఖీలలో మంగళవారం ఇరువురి వద్ద రూ. 1,52,800 పట్టుబడినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. ఏలాంటి ఆధారాలు లేకుండా సిరిసిల్లకు చెందిన కట్ట సతీష్ వ్యక్తి నుండి రూ. 92,800, మండల పరిధిలోని గోరంటాల గ్రామానికి చెందిన బండ సత్తవ్వ వద్ద



నుండి రూ. 60వేలు తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు వివరించారు. వారి వద్ద ఏలాంటి ఆధారాలు లేకపోవడంతో పట్టుబడ్డ నగదును సీజ్ చేసి సిరిసిల్ల ఎలక్షన్ సెల్ రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు పేర్కొన్నారు. ఎస్సైతో పాటు ఎస్ఎస్‌టి సిబ్బంది సాయికుమార్, మల్లయ్యలతో పాటు సిబ్బంది సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా డబ్బులు పట్టుబడినట్లు తెలిపారు.

# వివాహిత హత్య కేసులో మాజీ భర్తనే నిందితుడు

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం మ్యాడంపల్లి శివారులోని ఈనెల 18న రాత్రి వివాహిత హత్య కేసులో మిస్టరీని మల్యాల పోలీసులు చేధించారు. మల్యాల సిఐ రవి ఆధ్వర్యంలో మంగళవారం మల్యాల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గొల్లపల్లి మండలం అగ్గిమల్లకు చెందిన నరేష్ కు అంజలి అనే యువతి తో రెండేళ్ళ క్రితం వివాహం కాగా మనస్పర్థలు వచ్చి విడాకులు పొందారు. కాగా నరేష్ తరుచూ అంజలిని కలిసి ఉందామని వేధిస్తూ మాయ మాటలు చెప్పి జగిత్యాలకు రమ్మని పిలిపించాడు. ఈ కార్యక్రమంలో జగిత్యాలకు వచ్చిన ఆమె నిరాకరించడంతో మద్యం సేవించిన నరేష్ ఇంటికి తీసుకెళ్తున్నామని నమ్మ పలికి మార్గమధ్యంలోనే మ్యాడంపల్లి సమీపంలోని పోలిమేరాలలో అంజలిని గొంతు నలిమి హత్యకు పాల్పడట్లు తెలిపారు. నిందితుడు నరేష్ ని ఈ మేరకు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు సిఐ నీలం రవి తెలిపారు. ఈ సమావేశంలో



మల్యాల ఎస్ఐ అబ్దుల్ రహీం, రెండవ ఎస్ఐ కుమారస్వామితో పాటు పోలీసులు పాల్గొన్నారు.

# సాగునీరు లేక ఎండిపోతున్న పంటలకు నష్టపరిహారం అందించాలి

**మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**గంగాధర,ప్రభాతవార్త.**

వరుదకాలువకు ఆనుకొని సాగు చేసిన రైతుల పంటపోలాలు ఎండిపోతున్నాయని ఎండిన పంటలకు నష్టపరిహారం అందించాలని చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవింకర్ మంగళవారం డిమాండ్ చేశారు.గంగాధర మండలం మల్లాపూర్ గ్రామంలో ఆకుల రాజయ్య రైతు పంటను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తనకున్న 4 ఎకరాలు వరి పంట ఎండిపోయిందని అన్నారు. ఎకరాకు 25వేల చెల్లించి ఆదుకోవాలని డిమండ్ చేశారు.గంతంలో వరదకాలువ 365రోజులు నీటితో నిండు కుండలా ఉండేదని అన్నారు. కాంగ్రేస్ వచ్చి కష్టాల కరువు తెచ్చిందని అన్నారు.

**రైతులకు అండగా ఉంటా.. బిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్ కుమార్**



పంటలు ఎండిపోతుంటే రైతులు అదర్య పడవద్దని ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రైతుల పంటలకు వెంటనే నీరు అందించే ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. వరుద కాలువ ప్రాంతాన్ని పరిశీలించారు. రైతుల సమస్యలను గుర్తించానని తెలిపారు. అనంతరం గర్శకుర్తిలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు హాౖరె పూజలు చేశారు. ఈయన వెంట స్థానిక ప్రజాప్రనిధులు ఉన్నారు.

# ఏరియా అసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

***మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త***

ప్రభుత్వ ఏరియా అసుపత్రిని మంగళవారం తనిఖీ చేసి విధులు సక్రమంగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్(స్థానికసంస్థలు) టి.పూర్ణచంద్ర కోరారు. అసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయంలో డాక్టర్ల, నర్సుల, సిబ్బంది హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. మందుల స్టోర్‌రూమ్‌లో మందుల స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. ఔట్‌పేషెంట్, వార్డు పరిశీలించారు. హాజరు రిజిస్టర్‌లో సంతకాలు చేసిన డాక్టర్లను పేరు పేరున పిలిచారు. డ్యూటీలో డాక్టర్లు ఉండం లేదని ఖచ్చితంగా డ్యూటిలో ఉండాలని, లేకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు. రేయింబవళ్లు డ్యూటిలో వైద్యులు డ్యూటీలో ఉండాలని కోరారు. సమయపాలన పాటించాలని, ప్రజాప్రతినిధులు, ప్రజల నుండి ఫిర్యాదులు



రాకుండా చూడాలన్నారు. డ్యూటీ సక్రమంగా నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ ముందు వైద్యులు పేర్కొన్నారు. వేసవికాలంలో కుక్కలు స్వైరవిహారం చేస్తాయని, కుక్క కాటుకు గురైన వారికి మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. అయన వెంట అసుపత్రి సూపరింటెండెంట్ సమరథ్‌శ్రీనివాస్, అర్ఎంఓ రాంబాబు, పరిపాలన అధికారి మొయిఖాన్, డిప్యూటి డిహెచ్ఎం కేసా రవి,డాక్టర్లులున్నారు.

## నేరాలు-దారుణాలు

# మహిళను ఢీకొట్టిన ఆటో డ్రైవర్ పై కేసు నమోదు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలో అజాగ్రత్తగా ఆటో నడుపుతూ ద్విచక్ర వాహనంపై వస్తున్న దంపతులను ఢీకొట్టడంతో తమకు గాయాలైనట్లు గాయపడిన సుంకిత భవాని అనే వివాహిత మహిళ ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు. సోమవారం రాత్రి సుంకిత భవాని తన భర్త అనిల్ తో కలిసి తమకున్న ద్విచక్ర వాహనం ఏపి ఏఎం 8652 పై జమ్మికుంట పట్టణానికి వెళ్ళి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో గౌతమి హాస్టల్ వద్ద కోరపల్లి నుండి జమ్మికుంట వస్తున్న ఆటో నెంబర్ ఏపి 15 టిసి 7190 గల ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా ఆటో నడిపి ద్విచక్ర వాహనానికి ఢీకొట్టడంతో గాయాలైన్నట్లు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వరగంటి రవి తెలిపారు.

# వాహన తనిఖీల్లో పట్టుబడ్డ నగదు స్వాధీనం



**మల్యాల, ప్రభాత వార్త:**

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలీసులు పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మల్యాల పోలీసులు వాహన తనిఖీలు చేపడుతుండగా మంగళవారం కొండగట్టు సమీపంలో ఎస్ఐ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎటువంటి ఆధారాలు లేకుండా ఎర్టిగా వాహనంలో 54వేల నగదును పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపారు.

# వరుదకాలువకు నీరు విడుదల చేయాలంటూ రైతుల ధర్నా

**గంగాధర,ప్రభాతవార్త**

వరి పంట చివరి దశలో ఎండిపోతుందని వరద కాలువకు నీరు అందించి రైతులను ఆదుకోవాలంటూ గంగాధర మండలంలోని కురిక్యాల వరదకాలువ బ్రిడ్జి వద్ద మంగళవారం దర్నా రస్తారోకో నిర్వహించారు. యాసంగి పంట లాబాదాయకమని అధికపెట్టుబడులు పెట్టి సాగు చేస్తే ఓ వైపు అనేక తెగుళ్లతో సతమమతమవుతూ పంటను దక్కించుకుంటే అంతలోనే వరదకాలువలో నీరు లేక భూగర్భ జలాలలు అడుగంటి పంటలు పూర్తి ఎండిపోయే స్థితిలో ఉన్నాయని అన్నారు. వరదకాలువకు ఆనుకొని చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర,రామడుగు,మల్యాల మండలాలలతోపాటు బోయిన్‌పల్లి మండలంలోని గ్రామాలలో వేలాది ఎకరాలు సాగు చేశామని ఆవేదన చెందారు. ఒక్కొక్క రైతు దాదాపు పది ఎకరాలు సాగుచేసి 3లక్షల పెట్టుబడులు పెట్టామని అన్నారు.వెంటనే ప్రభుత్వం చొరవ చూపి పంటలకు నీరు అందించాలని డిమాండ్ చేశారు.



# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని పద్మశాలీ కులోన్నతి సంఘం మాజీ అధ్యక్షుడు జక్కుల ప్రసాద్ దంపతులు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన వాజిద్‌లు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన సింగిల్ విండో చైర్మెన్ చింతకుంట సాయిరెడ్డి, సింగిల్ విండోడైరెక్టర్లు ఏలేటి మల్లారెడ్డి, నల్ల నర్సు, అనంతం, ఆవునూరి గంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ బండ్ల సరోజన, కుంటాల వికాస్‌లు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, నాయకులు ఆడెపు మధు, ఎంబేరి సత్యనారాయణ, మార్గం ప్రతాప్, పోతుగంటి శంకర్, తుపాకుల భాజన్న, కాశిరెడ్డి, కృష్ణప్రసాద్, దివాకర్, అశోక్, అంజిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ చింతకుంట వనితసంజీవ్‌రెడ్డి, నాయకులుసుధీర్, శశిందర్‌రెడ్డి, అంజిరెడ్డి, సందయ్య, గంగాధర్, శంకర్, అంజయ్‌రెడ్డి, నారాయణ, పుల్లారెడ్డి, విజయ్, సుమన్, రాజేష్, హన్మక్క, పద్మ, మహేష్, రాజు, రాజేందర్, శివ, మధు, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త



## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేధం



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడడాన్ని నిషేధించామని, కవర్లను ప్రతి ఒక్కరు బహిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి అన్నారు. మున్సిపల్ అధికారులు మంగళవారం పట్టణంలోని పండ్లు, కూరగాయల దుకాణాలు, వీధి వ్యాపారులు, కిరాణషాపుల్లో తనిఖీ చేసి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడిన వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేదించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు



కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణంలోని ఆదర్శనగర్‌లో గల శ్రీఅష్టలక్ష్మీ సహిత లక్ష్మీ నారాయణస్వామి ఆలయ పంచాదశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీసుదర్శన నారసింహ హవనం చేపట్టారు. అర్చకులు యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామమాచార్యుల వైధిక నిర్వాహణలో ఆలయం ప్రాంగణంలో స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు అభిషేకాలు, కోనేటిలో సుదర్శన పెరుమాండ్లకు చక్రస్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బూరుగు రామస్వామిగౌడ్- సుభద్ర, ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనచారి, శ్రీనివాసాచార్యులు, శివకుమారాచార్యులు, మాధవచార్యులు, శ్రీకాంతాచార్యులు, చౌటుకూరి అంజయ్యగౌడ్, ముత్యాల గంగాధర్, వెంకటేశ్వర్ రావు, కోటగిరి మహేష్, గంగాధర్, పురుషోత్తం, చిలుక గంగాధర్, రమేష్, శ్రీనివాస్, సతీష్, భూమయ్య, చందు, భక్తులు, పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా బొగ్గు నిల్వలు



పాలకుర్తి, ప్రభాత వార్త:

అసలే మండుటెండలు దానికి తోడు హై టెన్షన్ విద్యుత్ టవర్లు కింద ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా బొగ్గు నిల్వలు చేయడం పై అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధీలోని అందుగులపల్లె గ్రామ శివారులో రాజీవ్ రహదారి ని ఆనుకుని బొగ్గు నిల్వలను పోగు చేశారు. గత 15,20 రోజుల నుండి అక్కడ బొగ్గు నిల్వలు ఉన్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా ఈ నిల్వలకు పక్కనే ఓ పెట్రోల్ బంక్ కూడా ఉంది. నిత్యం రద్దీగా ఉండే రాజీవ్ రహదారిపై పగలు, రాత్రి వాహనాలు రాకపోకలు ఉంటాయి. పక్కనే రైతుల పొలాలు కూడా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బొగ్గు నిల్వలు అక్కడ ఉండడం ప్రమాదానికి ఆస్కారం ఉన్నది. బొగ్గు యార్డ్ నిర్వహణ పై సింగరేణి ఎస్ అండ్ పిసిని అడిగినప్పుడు యాడ్ నిర్వహణకు అనుమతులు లేవని వాటిని తొలగించాలని తాము చెప్పడం జరిగిందని వారు పేర్కొనడం గమనార్హం. మరి అనుకోని పరిస్థితుల్లో ఏదైనా ప్రమాదం తలెత్తితే ఎవరు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

## నిజామాబాద్ ఎంపీ టికెట్టు జీవన్‌రెడ్డికి కేటాయించాలి



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ టికెట్ జీవన్‌రెడ్డికి కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు చెదలు సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జీవన్‌రెడ్డి రైతు బిడ్డగా, స్వయాన రైతని, రైతుల సమస్యలు పూర్తిగా తెలిసిన వ్యక్తన్నారు. ఈ ప్రాంత రైతుల సమస్యలైన షుగర్ ఫ్యాక్టరీ, పసుపు మద్దతు ధర, బోర్డు తదితర అంశాలపై అవగాహన ఉన్న వ్యక్తి టికెట్టు కేటాయిస్తే ఎంపీగా గెలిచే అవకాశాలున్నాయన్నారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి హుండీ లెక్కింపు



కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో దేవాదాయ, ధర్మాదాయ జగిత్యాల డివిజన్ ఇన్స్‌పెక్టర్ రవికిషన్ పర్యవేక్షణలో హుండీలను మంగళవారం లెక్కించారు. ఈ లెక్కింపు ద్వారా ఆలయానికి రూ. 60వేల 928ల నగదు ఆదాయంగా సమకూరింది. ఈ లెక్కింపులో ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, అర్చకులు నరసింహచారి, భక్తులు, రేగుల భూమానందం, శ్రీనివాసచారి, రమేష్‌గుప్తా, ప్రసాద్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఉపాధీ హామీ పనులను పరిశీలించిన డిఆర్‌డివో శేషాద్రి



బోయినిపల్లి, ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామం ఉపాధీ హామీ పనులను డిఆర్‌డివో శేషాద్రి పరిశీలించారు. ఉపాధీ కూలీలకు 250 రూపాయలు వచ్చే విధంగా, 100 రోజుల సరాసరి పనిదినాలు పెంచే విధంగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిడి నర్సింహులు, ఎంపిడివో జయషీలా, ఏపివో సబితా, పిఎస్ రాజసులోచన, ఎఫ్ఏ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి నృసింహుడి దక్షిన దిగ్యాత్ర పోలీస్‌స్టేషన్‌లో స్వామివారికి పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మినృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి దక్షిణ దిగ్యాత్ర కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో స్వామివారి ఉత్సవ మూర్తులను దేవాలయం ఆవరణంలో పల్లకిపై ఆశీనులను చేశారు. పూలమాలతో అలంకరించి, వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా పోలీస్‌స్టేషన్ వరకు తీసుకువచ్చారు. మహిళా భక్తులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. స్వామివారు పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకోగానే జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, స్థానిక సిఐ రాంనర్సింహారెడ్డి, స్థానిక ఎస్సై ఉదయ్‌కుమార్‌తో పాటు వివిధ మండలాల ఎస్సైలు స్వామివారిని పోలీస్‌స్టేషన్‌లోకి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీంధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు 5కే రన్

కోరుట్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులు, యువ ఓటర్లు, మహిళలు, వికలాంగ ఓటర్లు, సీనియర్ సిటిజన్లు, థర్డ్‌జెండర్స్ వంటి మార్జినల్ ఓటర్లు సుముచితంగా పాల్గొనే విధంగా ఈ రోజు 5కే రన్ నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని బీఎల్ఓలు, మున్సిపల్ ఆర్పీలు, రెవెన్యూ, మున్సిపల్, మండల పరిషత్ లోకల్ బాడీ, అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, విద్యాసంస్థల యాజమాన్యం, విద్యార్థులు ఉదయం 8గంటలకు స్థానిక బస్టాండ్ వద్దకు రావాలని కోరారు.

## వైభవంగా శ్రీతిరుపతమ్మ తల్లి పవళింపు సేవా మహోత్సవం

మేళ్లచెరువు మార్చి 26 ప్రభాతవార్త

స్థానిక శ్రీతిరుపతమ్మ, శ్రీగోపయ్యస్వామివారి ఆలయంలో, మండలంలోని వేపలమాదారం గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మ, శ్రీగోపయ్యస్వామి ఆలయం లో మంగళవారం స్వామివారి అమ్మవారి కళ్యాణ మహోత్సవ కార్య క్రమాల ఖ. ఈ కార్య క్రమాలలో ఆలయ చైర్మన్ బత్తుల సాంబయ్య, పదిలోజు గో ఎ హన్‌రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, తిరునాళ్ల జాతర కమిటిల సభ్యులు, భారీ సంఖ్యలో

# వైభవంగా శ్రీ వెంకటేశ్వరుడి తెప్పోత్సవం

**క్షేత్రానికి తరలివచ్చిన వేలాది మంది భక్తులు**

**స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్**

**ధర్మపురి,ప్రభాతవార్త :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల నుండి నిర్వహిస్తున్న బ్రహ్మోత్స వాల్లో భాగంగా బ్రహ్మ పుష్కరిణి (కోనేరు)లో శ్రీ వెంకటేశ్వర స్వామి తెప్పోత్సవం,డోలోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ఉదయం వేళలో అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పవిత్ర గోదావరి స్నానం ఆచరించి క్యూలైన్ ద్వారా ఆలయంలోకి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. మద్యాహ్నం వేళలో దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లకిపై శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ఆశీనులను చేశారు. అనంతరం పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి మంగళ వాయిద్యాలతో స్వామివారిని కోనేరు వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అంతకుముందే స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కోనేరులోకి రావడంతో కోనేరులో భక్తుల సందడి కనిపించింది. తెప్పోత్సవంలో భాగంగా స్వామివారి కోనేరులో ఐదు ప్రదక్షిణలు చేయగా భక్తులు స్వామివారి వెంట ప్రదక్షణ చేస్తూ దర్శించుకున్నారు. డోలోత్సవంలో భాగంగా స్వామివారిని కోనేరు పైన గల మండపంలో ఏర్పాటు చేసిన ఊయలపై ఆశీసులను చేశారు. అనంతరం



అర్చకులు,వేద పండితులు మరోసారి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా క్యూలైన్ల ద్వారా భక్తులు మండపంపైన ఉన్న స్వామివారిని మరోసారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఇట్టి ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీంధర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ముస్లిం సోదరులు పవిత్ర మాసం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణ రూబీ ఫంక్షన్ హాల్‌లో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు,దావత్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నిజామాబాద్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్,స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, మాజీ మంత్రి రాజేశంగౌడ్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులు పవిత్రంగా, ఉపవాస దీక్షతో కొనసాగిస్తారని,తెరాస ప్రభుత్వం గతంలో ముస్లింల సంక్షేమం కోసం కృషి చేసిందని జగిత్యాల నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మస్జీద్, శదీఖాన, అశురఖాన,ఖబరస్తాన్‌ల అభివృద్ధి కోసం నిధులు మంజూరు అయినవని తెలిపారు.మైనార్టీ లకు తెరాస ప్రభుత్వ హాయంలో మైనార్టీ ఓవర్సీస్



విద్య కోసం 20 లక్షల ఆర్థిఖ సాయం ఇచ్చిందని గుర్తు చేశారు.మజీద్‌లో పనిచేసే ఇమామ్, మౌజన్‌లకు ఫించన్ అందజేశామని,ముస్లిం సోదరులకు రంజాన్‌మాసం,పురస్కరించుకొని పేదలకు ఉచితంగా బట్టలు,విందు ఏర్పాటు చేశామని, మైనార్టీ రెసిడెన్షియల్ ఏర్పాటు చేసి ఒక్కొక్క విద్యార్థిపై ఒక లక్ష రూపాయలు వరకు ఖర్చు పెట్టిన ప్రభుత్వం దేశంలో తెలంగాణ మాత్రమేనని,షాదిముబారక్ ద్వారా ఒక లక్ష అందజేశామని తెలిపారు.హిందూ ముస్లిం అనే తేడా లేకుండా అందరూ సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా గత తొలి ముఖ్యమంత్రి పనిచేశారని,అన్ని పండుగలను ప్రభుత్వ పరంగా ఘనంగా జరపడం జరిగిందని గతంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను, పండు గలను నిర్లక్ష్యం చేశారని,అన్నారు.చిన్న గ్రామాల నుండి,పట్టణాల వరకు ఆలయాలకు మజీద్ ఖబరాస్థన్,చర్చిలకు నిధులు మంజురు చేశామని గుర్తు చేశారు.అందరూ బాగుండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు బిఆర్ ఎస్ నాయకులు,మైనార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల తనిఖీ.. నిరంతరం గస్తీ



**పాలకుర్తి, ప్రభాత వార్త:**

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుండి బసంత్ నగర్ పోలీసులు తమదైన విధి నిర్వహణలో ఉన్నారు. బసంత్ నగర్ ఎస్ఐ ఆర్. స్వామి పోలింగ్ కేంద్రాలు, చెక్‌పోస్టుల తనిఖీ వంటి పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఇప్పటికే ఆయన పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట, రంగాపూర్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయగా తాజాగా మంగళవారం పాలకుర్తి మండలంలోని ఈశాల తక్కపల్లి, పాలకుర్తి పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించారు. అలాగే ఎన్నికలు సజావుగా సాగేందుకు ఆయన ఇటీవల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వివిధ గ్రామాలకు చెందిన రౌడీ షీటర్లందరిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. అంతేకాకుండా గ్రామాల్లో ఉన్న ట్రబుల్ మంగర్స్ ను గుర్తించే పనిలో ఉన్నారు. వారందరిని త్వరలోనే పోలీస్ స్టేషన్ కు పిలిపించి సమావేశం అయ్యేందుకు కసరత్తు చేస్తున్నారు. ఏసిపి గజ్జి కృష్ణ సిఐల ద్వారా వారికి కౌన్సిలింగ్ ఇచ్చే పనుల్లో ఉన్నారు. నిరంతరం వేమునూర్ చెక్ పోస్ట్ పై కన్నేసి ఉంచారు.

# అవిశ్వాసం పై సమావేశం

**- ఎంపిటిసిలకు నోటీసులు**

**పాలకుర్తి, ప్రభాత వార్త:**

పాలకుర్తి ఎంపిపి అవిశ్వాసం మళ్ళీ తెరపైకి వచ్చింది. గతనెల రోజుల క్రితం అవిశ్వాసానికి రంగం సిద్ధమైన నేపథ్యంలో కోర్టు స్టేతో ఆగిపోయింది. తిరిగి కోర్టు స్టే ఎత్తివేయడంతో మరోసారి ఎంపిపి అవిశ్వాసం తెరపైకి వచ్చింది. ఏప్రిల్ 1న జరిగే సమావేశానికి ఎంపిటిసిలందరూ హాజరు కావాలంటూ నోటీసులు అందాయి. ఏప్రిల్ 1న మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి హాజరు కావాలంటే నోటీసుల్లో ఎంపిటిసి లందరికి సూచించారు. మండలంలో మొత్తం 11 మంది ఎంపిటిసిలకు గాను ఇద్దరిపై అనర్హత వేటుపడడంతో తొమ్మిది మంది ఉన్నారు. రామగుండం నియోజకవర్గంలో పాలకుర్తి క్రియాశీలకమైంది. ఇటీవల అన్ని ప్రాంతాల్లో అవిశ్వాసాలు జోరందుకున్న క్రమంలో పాలకుర్తి కి కూడా ఈ సెగలు పాకాయి. కాంగ్రెస్ కు చెందిన మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం మండలంలో కాంగ్రెస్ హవా కొనసాగుతుంది. ఎలాగైనా ఎంపిపి పదవిని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ కు చెందిన క్రియాశీలక నాయకుడు ఒకరు తనదైనా ప్రయత్నాలు సాగిస్తున్నారు. మరోసారి అవిశ్వాసం తెరమీదకి రావడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది. తెర వెనుక ప్రయత్నాలు ఇప్పటికే జోరందుకున్నాయి.

# జగిత్యాల వార్త

జగిత్యాల, సారంగపూర్, భీర్‌పూర్, మల్యాల, కోడిమ్యాల,భీమారం

## రవీంద్ర ప్లేస్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణంలోని స్థానిక రవీంద్ర ప్లే స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూకెజి పూర్తిచేసుకొని ఫస్ట్ క్లాస్‌లోకి అడుగుపెడుతున్న విద్యార్థులందరికీ సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎంఈవో,గాయత్రి మేడం మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే అన్నది డిగ్రీ పూర్తి అయిన వారికి మాత్రమే జరిగేది కానీ ప్రి ప్రైమరీ లెవెల్‌లో జరుపుకోవడం చాలా ఆనందదాయకం అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అర్హులైన విద్యార్థులందరికీ పట్టాలని ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు బి.శ్రీధర్‌రావు,పాఠశాల డైరెక్టర్ బి.హరిచరణ్‌రావు,ౕ కె.సుమన్‌రావు, కె.కిషన్, జె.రాజు, జె.మౌనికలతో పాటు అధిక సంఖ్యలో పోషకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మైనర్లు వాహనములు నడపకూడదు

**కొడిమ్యాల ఎస్సై సందీప్**



**కొడిమ్యాల, ప్రభాతవార్త :**

కొడిమ్యాల మండల ఎస్సై సందీప్ స్థానిక విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదు,ద్విచక్ర వాహనాలపై నడిపితే కేస్ నమోదు చేయబడుతుందని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు. సమాజంలో యువత చెడు దారిలో వెళ్లకూడదు.యువత చెడు మార్గంలో పోకుండా తల్లిదండ్రుల దృష్టి సారించాలని అన్నారు.

## ఓటర్ల చైతన్యంకు 5కే రన్

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలో ఓటర్ల చైతన్యం కోసం జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి షేక్ యాస్మిన్‌భాష ఆదేశాల మేరకు ఓటరు అవగాహన సదస్సులో భాగంగా బుధవారం జగిత్యాల పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియం నుంచి ఉదయం 6 గంటలకు 5కె రన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నందున సీనియర్ సిటిజెన్స్,అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ కోరారు.లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారిగా 85 ఏళ్ల వృద్దులకు,40 శాతానికి పైగా అంగ వైకల్యం ఉన్న వారికి ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కేంద్ర ఎన్నికల కమిషన్ కల్పించిందని,అందుకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదేశాల మేరకు అధికారులు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కేంద్ర ఎన్నికల కమిషన్ కల్పించిందని,అందుకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదేశాల మేరకు అధికారులు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కల్పించనున్నట్లు హరి అశోక్‌కుమార్ తెలిపారు.

# ఘనంగా నేత్రదాత వెంకట సాయి సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత వెంకట సాయి సంస్మరణ సభను ఓదెల గ్రామం లోని వారి నివాసంలో ఆయన సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బంధు మిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఈ సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరైనా ఓదెల మండల తహశీల్దార్ బి. యాకన్న జ్ఞాపికను వారి కుటుంబ సభ్యులకు, సదాశయ ఫౌండేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బి. యాకన్న, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్ లు మాట్లాడుతూ... చేతికందిన కుమారుడు చనిపోయిన బాధలో ఉండి కూడా సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించుటకు ముందుకు వచ్చిన తల్లిదండ్రులు



సరిత, రమేష్, పెద్దనాన్న కుమారస్వామి, రమ, బాబాయ్ క్రాంతి సుమలత, తమ్ముడు అజయ్, అక్కబావ మౌనిక సతీష్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు రమేష్, రాజమౌళి, పృథ్వీరాజ్, వాసు, ఎంపిటిసి బోడకుంటి లక్ష్మీచిన్నస్వామి, క్యాతం మల్లేశం, డాక్టర్ వెంకటేశ్వర్లు, సూత్రాల శ్రీనివాస్, చెరుకు రాజు, గడిగొప్పుల నరేష్, డాక్టర్ దాసరి రాజన్న, అల్లం సతీష్, బి. సంతోష్ గౌడ్, వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# ఓదెలలో న్యాయస్థానం ఏర్పాటు హర్షనీయం

**- అడ్వకేట్ అంబాల రాజు**

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జీ, జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఏర్పాటుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయడం పై ఇందుర్తి గ్రామానికి చెందిన అడ్వకేట్ అంబాల రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ఓదెలలో కోర్టు ఏర్పాటుకు తాను, అడ్వకేట్ చిలుక ఆనంద్, కొమిరె గ్రామానికి చెందిన మూల శ్రీధర్ రెడ్డి, తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ కార్యదర్శి పులి దేవేందర్ రెడ్డి, లక్ష్మీ లతో కలిసి విశేషంగా శ్రమించామని తెలిపారు. ఈ క్రమంలో సుల్తానాబాద్ కు చెందిన కొందరు న్యాయ వాదులు ఓదెలలో కోర్టు ఏర్పాటుకు తాము విశేషంగా శ్రమించి విజయం సాధించామని పేర్కొన్నారు. గూడెం గ్రామ మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్లస్వామితో పాటు స్థానిక శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు సహకారంతో కోర్టు ఏర్పాటు సాధ్యవ డిందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న గూడెం గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస్ మాటా డుతూ.... ఇందరి సమిష్టి కృషితో కోర్టు ఏర్పాటు సాధ్యపడితే హైకోర్టుకు చెందిన స్థానిక న్యాయవాది పొలాస శంకర్ తాను ఒక్కడి వల్లనే న్యాయస్థానం ఏర్పాటు సాధ్యమైందని మీడియా



లో ప్రచారం చేసుకోవడం సరి అయింది కాదన్నారు. ఎన్నికల కోడ్ అమలు కారణంగా ఉత్తర్వులు బహిర్గ పరచడం సరి అయిన చర్య కానప్పటికీ అత్యుత్సాహంతో ఆయన ప్రకటించడం శోచనీయమన్నారు. ఈ ఉత్తర్వుల అమలులో ఆటంకాలు ఏర్పడితే ఆయనే బాధ్యత వహించాల్సి వస్తుందని వారన్నారు.

## చెరువుకు హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని తహసిల్దార్‌కు వినతి

*నేరేడుచర్లటౌన్ మార్చి 26 ప్రభాతవార్త*



మండలంలోని కల్లూరు గ్రామ శివారులోని సాయి చెరువుకు హద్దురాళ్ల ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ చెరువు మత్స్యశాఖ సంఘం మంగళవారం తహసిల్దార్ సురగి సైదులుకు వినతిపత్రం అందజేశారు. చెరువుకు, శిఖంకు హద్దురాళ్లు లేకపోవడంతో చెరువు పక్క రైతులు మట్టిపోసి చదును చేస్తున్నారని, మరికొంత మంది రైతులు ఏకంగా బావులు తీస్తూ ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. తక్షణమే సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని, ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో చెరువు సంఘం అధ్యక్షులు రంగయ్య, కార్యదర్శి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, హుస్సేన్, లింగయ్య, రాములు, వెంకటమ్మ, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు

**-మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్**

*మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త*

ఫుట్‌పాత్ వ్యాపారులు,తోపుడుబండ్ల నిర్వాహకులు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తమ వ్యాపారులు చేసుకోవాలని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్ అన్నారు.మంగళవారం పట్టణంలోని సాగర్ రోడ్డును ఆక్రమించిన ఫుట్‌పాత్, తోపుడు బండ్లను మన ఊరు విశాలం పేరుతో క్రమబద్దీకరించారు. వ్యాపారులు తమ తమ హద్దుల్లో ఉంటూ రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ప్రజలకు, పోలీసులకు సహకరించాలన్నారు. అయన వెంట సిబ్బంది మనోహన్‌రెడ్డి, క్రాంతిలున్నారు.

## ఎక్సైజ్ విస్తృత దాడులు

**- 2 కేసులు నమోదు**

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చింతలపాలెం, మఠంపల్లి మండలాల్లో నిర్వహించిన దాడులలో రెండు కేసులు నమోదు చేసినట్లు సిఐ నాగార్జునరెడ్డి మంగళవారం తెలిపారు. దాడుల్లో భాగంగా చింతలపాలెం మండలం ఎర్రకుంటతండాకు చెందిన ఆంగోతు గోపి, పద్య ప్రసాద్‌లు రఘునాథపాలెంకు 6 లీటర్ల సారా తరలిస్తుండగా సారాతోపాటు హీరోస్ప్లెండర్ బండిని సీజ్ చేశామన్నారు. అలాగే చింతలపాలెం మండలం ఎర్రకుంటతండాకు చెందిన గుగులోతు రమేష్ ఇంటి నుండి5 లీటర్ల సారా, 200 కిలోల బెల్లం స్వాధీనం చేసుకొని, 800 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసి రమేష్‌పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు జగన్‌మోహన్‌రెడ్డి, దివ్య, సిబ్బంది నాగరాజు, రుక్మారెడ్డి, నరేష్, ధనుంజయ్‌లు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త
ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## కుంగ్ ఫూ లో బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే విజ్జన్న



ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కుంగ్ ఫూ కరాటేలో శిక్షణ పొంది బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు ఎం. కీర్తన, జి. సిరి చందన, పి. యశస్విని తో పాటు పిటి స్వరూప రాణిలను మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు చక్కటి చదువుతో పాటు ఆత్మ రక్షణలో భాగంగా వారు కుంగ్‌ఫూ కరాటేలో మంచి శిక్షణ పొందిన ఓదెల కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు ప్రతి ఒక్కరికి మార్గదర్శి కావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో గోపరపల్లి ఎంపిటిసి గోపు లావణ్య, నారాయణ రెడ్డి, మాజీ ఎంపిటిసి చొప్పరి సారమ్మ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారం అంజన్న ఆలయ హుండీ ఆదాయం రూ. 2 లక్షల 21వేల 877

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలం అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయంలో ఆలయ 3 నెలల హుండీ లెక్కింపు మంగళవారం లెక్కించారు. ఈ హుండీలు విప్పి లెక్కించగా రూ. 2 లక్షల 21వేల 877 సమకూరినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హుండీ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్, ఆలయ మాజీ ధర్మకర్త చేపూరి నాగరాజు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎండపల్లి మారుతి, హుండీ పరిశీలకులు నాగారపు శ్రీనివాస్ యాదవ్, ఆలయ అర్చకులు, సిబ్బంది, సత్యసాయి సేవా సమితి (సిరిసిల్లశాఖ) భక్తులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయానికి వెండి గద అందజేత

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి మంగళవారం ఓ భక్తుడు వెండి గదను కానుకగా అందజేశాడు. సిద్దిపేట జిల్లా మిట్టపల్లి గ్రామానికి చెందిన మల్లారెడ్డి అనే భక్తుడు 250 గ్రాములతో తయారు చేయించిన వెండి గదను శ్రీ స్వామివారికి కానుకగా అందజేశారు. ఈ మేరకు సదరు భక్తుని కుటుంబానికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అధికారులు సత్కరించారు.



# అభివృద్ధే నా ప్రధాన కర్తవ్యం

**జగిత్యాల నుండి ఢిల్లీకి రైల్వే లైను వేయిస్తా**

**ఎంపిగా కొట్లాడే అవకాశం ఇవ్వండి**

**మంచంలో పడుకొనైనా ప్రజలకు అండగా నిలుస్తా**

**యావర్‌రోడ్డు విస్తరణకు రూ.100 కోట్లయినా కేటాయించి విస్తరిస్తాం**

**నా ప్రతి విజయంలో జగిత్యాల ప్రజలు వెంట ఉన్నారు**

**పార్లమెంట్ ఎన్నికల్లో అండగా నిలువాలని పిలుపు**

**గిత్యాల పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

ప్రజా సేవతో పాటు అభివృద్ధి నా ప్రధాన కర్తవ్యం అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణం అంగడిబజార్‌లో జగిత్యాల మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ నివాసంలో మంగళవారం పద్మశాలి సంఘ సభ్యులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల ప్రజల రుణం తీర్చుకోలేనిది యుద్ధంలో కొట్లాడేందుకు ఓటు హక్కుతో అవకాశం ఇవ్వండి. ప్రజల తరుపున కొట్లాడుతానని అన్నారు. జగిత్యాల అభివృద్ధికి చేయి చేయి కలువండి. నా ప్రతి విజయంలో జగిత్యాల పట్టణ ప్రజల మద్దతు ఉందని గుర్తు చేసుకున్నారు. 1996లో రాజకీయాలకు అతీతంగా 54 వేలకుపైగా మెజార్టీతో గెలిచానని అన్నారు. అందరికీ ఆపదలో అందుబాటులో ఉండి సేవలందిస్తానని అందరూ తమ బిడ్డగా భావించి, ఎన్నికల్లో అండగా నిలిచారు. ఆపదలో ఉన్నవారికి నా వంతు సాయం అందించానని, సమస్య పరిష్కారం కోసం మార్గం చూపుతున్నానని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో సమస్యల పరిష్కారం కోసం వారధిగా పనిచేసే అవకాశం ఉంది. ఎంపి ఎన్నికల్లో గెలిస్తే మరింత మెరుగైన సేవలందిస్తానన్నారు. గతంలో జగిత్యాల సమీపంలోని శంకులపల్లి, తిప్పన్నపేట, గోపాల్ రావుపేట, పెర్కపల్లి వంటి గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేనప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి తాను గెలిచిన తర్వాత జగిత్యాల పరిసర గ్రామాలన్నింటికి విద్యుత్ సౌకర్యం కల్పించానని గుర్తు చేశారు. పనిచేయాలనే సంకల్పంతో మూడు నెలల్లో విద్యుత్ సౌకర్యం కల్పించానన్నారు. జగిత్యల బైపాస్‌రోడ్డు వేసిన, ఊరూరా తారు రోడ్డు వేసిన, ఉమ్మడి రాష్ట్రంలో జెఎన్టీయూ కళాశాల కేవలం జగిత్యాలకు తీసుకువచ్చామన్నారు. వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేసిన, తెలంగాణ ప్రాంతీయ కేంద్రం న్యాక్ కేంద్రాన్ని జగిత్యాలలో ఏర్పాటు చేసిన, హైదరాబాద్ తర్వాత 4000 ఇల్లు మంజూరు పొందింది కేవలం జగిత్యాల పట్టణం మాత్రమే. జగిత్యాల మున్సిపాలిటిలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని దృష్టికి తీసుకెళ్లడంతో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎస్సారెస్పీ కాలువతో ధర్మసముద్రం చెరువు నింపేలా అనుసంధానం చేసినం, ఉమ్మడి రాష్ట్రంలో కేవలం జగిత్యాల మున్సిపాలిటీ మాత్రమే ప్రతి ఇంటికి తాగునీరు అందించింది. జగిత్యాల పట్టణంలో తాగునీటి సమస్య ఏర్పడకుండ నిత్యం తాగునీరు సరఫరా చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తే ప్రజలు గుర్తు పెట్టుకుంటారు. గత ప్రభుత్వం ఎల్లంపల్లి నుండి మిడ్ మానేరుకు నీటిని తరలించే అవకాశం ఉన్నప్పటికీ గ్రావిటీ ద్వారా సుమారు 10 టిఎంసిల నీటిని ఎస్సారెస్పీ నుండి తరలించడంతో నీటి మట్టం తగ్గిందని, రబీలో సాగునీరు సరఫరా చేసేందుకు నీటి కొరత ఏర్పడినప్పటికీ వంటలు కాపాడేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. 40 ఫీట్ల యావర్‌రోడ్డును అందరిని ఒప్పించి 60 ఫీట్లకు విస్తరించామని జీవన్‌రెడ్డి గుర్తు చేశారు. అధికారంలో బిఆర్ఎస్ పార్టీ ఉండగా యావర్‌రోడ్డు విస్తరణకు తానే కారణమంటూ విష ప్రచారం చేశారని అన్నారు. రూ.100 కోట్లు అయినా నిధులు కేటాయించి, యావర్‌రోడ్డు విస్తరణ చేపడుతామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు. 4000 ఇళ్ల స్థలాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎంపిగా గెలిస్తే జగిత్యాల నుండి మంచిర్యాల మీదుగా ఢిల్లీకి రైల్వే లైన్ వేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలపై భారం పడకూడదని కేవలం రూ.500 లకే సిలిండర్ అందిస్తుందన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, మాజీ చైర్మన్ గిరినాగభూషణం, జిఆర్ దేశాయ్, మాజీ చైర్‌పర్సన్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గాజంగి నందయ్య, పద్మశాలి సంఘ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, కౌన్సిలర్స్ వివిధ హోదాలో ఉన్న నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త



సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

## వస్త్ర పరిశ్రమ పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

**బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి**




సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని ప్రభుత్వం నివారించాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చక్రపాణి మాట్లాడుతూ గత ప్రభుత్వం నేత కార్మికులకు ప్రభుత్వ అర్డర్లు అందించి కార్మికుల సంతోషంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. వస్త్ర పరిశ్రమలోని పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అర్డర్లు అందిచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గుడూరి ప్రవిణ్, దిడ్డి రాజు, గుండ్లపల్లి పూర్ణచందర్, గడ్డం భాస్కర్, దార్ణం లక్ష్మినారయణ, దినేష్, గెంట్యాల శ్రీనివాస్, వెంగల శ్రీనివాస్, రమేష్, మ్యాన రవి, తదితరులు పాల్గొన్నారు.

## జువ్వడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిక



మెటుపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:-

మెటుపల్లి పట్టణం 1వ వార్డ్ శివాజీ నగర్‌లో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన, కొట్టాల రవి, వారితో పాటు సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మెటుపల్లి పట్టణ అద్యక్షులు జెట్టి లింగం, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు యమ రాజయ్య, రాజేశ్వర్ గౌడ్, మరియు ఎర్రోళ్ళ హనుమాన్లు, జెట్టి లక్ష్మన్, కంబ సురేష్, పూదరి నర్సగౌడ్, పుల్లూరి వెంకటేష్, కొండ్ర అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం మారుస్తే బిజెపి భూస్థాపితమే

**అంబేద్కర్ ఎదుట మాలమహానాడు నాయకుల నిరసన**



గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాజ్యాంగం జోలికి వస్తే బిజెపిని భూస్థాపితం చేస్తామని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం హెచ్చరించారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మాలమహానాడు నాయకులతో కలిసి నిరసన వ్యక్తంచేశారు. మత రాజకీయాలు మానుకోవాలని, రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పిన కెసిఆర్ ప్రభుత్వం పడిపోయిందన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన నాయకులు రాజ్యాంగాన్ని మారుస్తామని మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ద్వారానే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రధానమంత్రులయ్యారన్నారు. మతాల మీద, దళితుల మీద దాడులు నిలిపివేయాలన్నారు. కర్ణాటక ఎంపీ అనంతకుమార్ హెగ్డే 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తానని అనడం సిగ్గుచేటన్నారు. ఇకముందు ఇలాంటి మాటలు మాట్లాడితే ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డిమల్ల రాజనర్సు, దోసల ఉపేంద్ర, నల్ల రాజకుమార్, పిట్ల రఘు, లక్కం బాబు, గాదం శంకర్, బాలయ్య, అనంత రాములు, ముత్తయ్య, పాశం లింగం, మద్దెల రాజు, మద్దెల శంకర్, నాంపెల్లిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మసీద్‌పై ఆకర్షణీయంగా మినార్ నిర్మాణం

నేరేడుచర్లటౌన్ మార్చి 26 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ ్డలో మసీద్‌పై మినార్‌ను ఆకర్షణ ీయ ంగా నిరి ్మంచారు. ఇటీవల జాన్ పహాడ్ రోడ్డు విస్తరణలో భాగంగా మసీద్ కొంతవరకు కూల్చివేతకు గురికాగా మిగిలిన భాగాన్ని పునర్ నిర్మాణం చేపట్టి మసీద్‌పై సుమారు 30 అడుగుల మేర మినార్‌ను నిరి ్మంచారు. మినార్‌ను విద్యుత్ దీప ాలంకరణ చేయగారాత్రి సమయంలో విద్యుత్ దీపాలలో వెలిగిపోతు చూపరులను ఆకట్టుకుంటుంది. మసీద్‌కు ఒకవైపు ఈ మినార్ నిర్మాణం పూర్తిచేసినట్లు, మద్యలో రెండు మినార్‌లను నిర్మించినట్లు, మరొకవైపు ఇంకొక మినార్ నిర్మాణం చేపట్టి నాలుగు మినార్‌ల నిర్మాణం పూర్తి చేయనున్నట్లు మసీద్ నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు మార్చి 26 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టిరాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉప గవర్నర్‌గా మోర భద్రేశం గెలుపు

**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని దేశాయిపేట గ్రామానికి చెందిన మోర భద్రేశం 2024-25 సంవత్సరానికి రెండవ ఉప గవర్నర్ పదవికి నిర్వహించిన ఎన్నికల్లో చొప్పదండి లయన్స్ క్లబ్ సభ్యులు జిల్లా అదనపు కార్యదర్శి లయన్ మోర భద్రేశం భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆయన గత 12 సంవత్సరాల నుండి లయన్స్ క్లబ్‌లో సేవలను అందిస్తున్నారు. ఆయనను 320జి పరిధిలోని 103 క్లబ్‌ల నుండి వచ్చిన సభ్యులు వారు ఓట్లు వేసి గెలిపించారు. ఆయన విజయంలో కీలక పాత్ర వహించిన లయన్స్ క్లబ్ వారు మోర భద్రేశంకు ఓటు వేసిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా మోర భద్రేశంను లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం కార్యదర్శి దూస రాము, కోశాధికారి మామిడి రాజేష్ పవర్, పలువురు లయన్స్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం, జిల్లా కో ఆర్డినేటర్స్ వల్లాల క్రిష్ణహరి, పెద్ది లక్ష్మీకాంతం, తాటికొండ శ్రీనివాస్, కొల్లూరి జితేందర్, జిల్లా చైర్‌పర్సన్స్ చింతల రవి, తొడుపునూరి లక్ష్మయ్య, నలుమాచు సుధాకర్,




ఉపాధ్యాక్షులు గొల్లపల్లి నరేష్, లయన్ సభ్యులు తొడుపునూరి సత్యనారాయణ, అప్పిడి అనంతరెడ్డి, సిరిపురం రాజు, తాటిపెల్లి శివకుమార్, పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సుముచిత న్యాయం కోసం దీక్ష

**కోరుట్ల, ప్రభాతవార్త :** రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణితో పాటూ దాటవేసేతనంతో దిక్కులేని స్థితిలో 81సంవత్సరాల వృద్ధులు వాసం భూమానందం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉదయం 10.30నుండి సాయంత్రం 5గంటల వరకు మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1985లో సర్వేనెంబర్ 1285లోఒక ఎకరం భూమి వేముల పోచయ్య నుండి కొనుగోలు చేసి సాగుచేస్తూ సంపూర్ణ స్వాధీనంలో ఉండి యాజమాన్య హక్కు కలిగి ఉన్నాను. 2005సంవత్సరంలో పూర్వ తహశీల్దార్‌కు దరఖాస్తు చేయగా 128, 12సీ సర్టిఫికేట్లు జారీ చేశారు. ధరణి పథకం ప్రవేశపెట్టిన తర్వాత ఆన్‌లైన్‌లో రెవెన్యూ రికార్డులో నుండి ప్రభుత్వ భూమిగా నమోదు అయినందున నా హక్కు ఫలించుటకు గానూ జిల్లా కలెక్టర్‌కు సీసీఎల్ఏలకు మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. అడిషనల్ కలెక్టర్ టీఎం33కింద మిస్సింగ్ సర్వే నెంబర్ దరఖాస్తు చేయమని ఆదేశించిన తర్వాత దరఖాస్తు చేసినందున వివరాలు సమర్పించుటకు ఆర్డీఓ, తహశీల్దార్‌లకు తెలిపానన్నారు. ఇక ఆరు నెలలు దాటిన కాలయాపన మిన కార్యరూపం దాల్చలేదని, రెండు సార్లు భూమిని దున్ని చదును చేశానన్నారు. పంచనామా చేసిన తమశీల్దార్




అనుకూల నివేదిక సమర్పించినా, చివరకు ధరణిలో ఉన్న పెండింగ్ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం గడువు ఇచ్చినందున సంబంధిత రెవెన్యూ అధికారులు నివేదిక రూపొందించి ఆన్‌లైన్‌లో నమోదు చేయుటకు ఫైలు తయారు చేసినప్పటికీ ఇప్పటికి పని కాలేదని, ఎన్ని సార్లు కార్యాలయానికి వచ్చిన నిరాశే మిగిలిందని, రెవెన్యూ అధికారుల అలసత్వానికి గానూ దీక్ష చేస్తే న్యాయం జరుగుతుందని నిర్ణయించుకొని తహశీల్దార్ కార్యాలయం ఎదుట మౌన దీక్ష చేపట్టానన్నారు.

## క్రీడా పోటీల్లో విద్యార్థులు రాణించాలి

- అదనపు కలెక్టర్ జివి.శ్యామ్ ప్రసాద్ లాల్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో సైతం రాణించాలని, ఆటల పోటీల్లో ఆసక్తి గల వారు పాల్గొంటూ దేశం గర్వపడేలా పేరు సాధించాలని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ రామగుండంలోని ఎంజి స్టేడియంలో ఎన్టీపీసీ సిఎస్ఆర్ సిడి ఆధ్వర్యంలో 20 జిల్లా ప్రజా పరిషత్ విద్యార్థినీ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన గ్రామీణ ఆటల పోటీలను ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్ట్ల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేదారి రంజన్ పాండుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహించడం వలన అద్భుతమైన ప్రతిభ ప్రదర్శిస్తూ విజయం సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేదారి రంజన్ పాండు మాట్లాడుతూ ఎన్టీపీసీ సిఎస్ఆర్ ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామీణ క్రీడా పోటీల్లో 20 పాఠశాలల నుంచి 800 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొంటున్నారని, నిరంతరం వివిధ క్రీడా పోటీలలో పాల్గొనడం వల్ల విద్యార్థులు ఉత్సాహవంతంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రామగుండం తహశీల్దార్ కుమారస్వామి, రామగుండం మండల విద్యా శాఖ అధికారి సంపత్ రావు, ఎన్టీపీసీ జిఎం ప్రశాంత్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

- ఎన్నికల ప్రవర్తనానియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలి
- నిబంధనల ప్రకారం రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చర్యలు
- జిల్లాలో 259 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 26, ప్రభాతవార్త :** యాసంగి వరి పంట కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించాలని దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో యాసంగి ధాన్యం కొనుగోలుపై అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. ఎన్నికలు జరుగనున్న తరుణంలో అధికారులు మాత్రమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఎక్కడ ప్రజాప్రతినిధుల ఫొటోలు రాజకీయ పార్టీల గుర్తులు లేకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను పంట కోతలకు అనుగుణంగా ఏప్రిల్ మొదటి వారం నుంచి ప్రారంభించాలని ఎక్కడ కూడ ప్రజాప్రతినిధుల జోక్యం లేకుండా చూడాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహిస్తూ రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై ఎక్కడ ఇబ్బందులు కలుగకుండ కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 259 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం దిగుబడి మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని ఈ యాసంగి సీజనులో గ్రేడ్ ఏ రకం దాన్యానికి క్వింటాలుకు 2203 రూపాయలు, సాధారణ రకం దాన్యానికి క్వింటాల్‌కు 2183 రూపాయల మద్దతు దర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మౌలిక వసతులు,



టార్పాలిన్‌లు, క్లీనర్స్, వేయింగ్ యంత్రాలు, ప్యాడీ క్లీనర్‌లు ఏర్పాటు చేయాలని, దాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం 17లోపు ఉండాలని అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. దాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సకాలంలో దాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత రైస్ మిల్లర్లకు కేటాయించాలని తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత లేకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు దాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు సమీపంలో దాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు దాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ 2023-24 సీజనుకు సంబంధించి సిఎంఆర్ రా రైస్ భారత ఆహార సంస్థకు సకాలంలో డెలివరీ చేసే విధంగా రైస్ మిల్లులను పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్ జితేంద్ర ప్రసాద్, డిఏఓ బాస్కర్, అదనపు డిఆర్‌డిఓ శ్రీనివాస్ డిసిఓ కార్యాలయ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రమాదేవి పాల్గొన్నారు.

## ఇసుక రవాణాలో నిబంధనల పాటించాలి

మొదటి పేజి తరువాయి..

మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇసుక రవాణాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మొత్తం 26 సాండ్ రీచ్‌లు ఉన్నాయని, వాటిలో ప్రస్తుతం 18 రీచ్‌లు ఆక్టీవ్‌గా ఉన్నాయని, స్థానిక అవసరాలకు ప్రభుత్వ పనులకు ఇసుక కేటాయింపు చేసిన తర్వాత మిగిలిన ఇసుక రీచ్‌లను టిఎస్ఎండిసి కేటాయించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా నియంత్రణ కోసం త్వరలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, అక్రమ ఇసుక రవాణాపై ఎవరూ ఫిర్యాదు అందించిన వెంటనే క్షేత్ర స్థాయిలో సదరు సమస్య పరిష్కరించే విధంగా వ్యవస్థ రూపొందిస్తామని, దీనికి అన్ని శాఖల అధికారులు సహకరించాలని కలెక్టరేట్ పేర్కొన్నారు. జిల్లాలో సాయంత్రం 6గంటలు దాటిన తరువాత ఎటువంటి ఇసుక రవాణాకు అనుమతి లేదని, 6గంటల తరువాత అక్రమ ఇసుక రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. స్థానిక అవసరాలకు అవసరమైన మేర ఇసుక గ్రామస్తులు తీసుకునేందుకు పంచాయతీ కార్యదర్శి అనుమతిస్తారని, 3 క్యూబిక్ మీటర్ల మేర ఇసుక పట్టే వాహనంలో మాత్రమే స్థానిక అవసరాలకు ఇసుక తరలింపు వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇసుక వాహనాలు రవాణా జరిగే ఐదు, ఆరు ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి అక్కడ పకడ్బందీగా మరింత ఎక్కువగా పర్యవేక్షణ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని, ప్రతి రోజూ వివిధ సమయాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు పాటించని వాహనాలు, బ్లాక్ లిస్ట్ చేసిన వాహనాలలో ఇసుక తరలింపు వంటి వాటిని పరిశీలించి, కట్టడి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ లింగయ్య, డిపిఓ ఆశాలత, మైనింగ్ కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.



## సింగరేణి ఆర్జీ I ఏరియాలో లక్ష్య సాధనకు ముందుగానే జిడికె ఓసిపి 5 బొగ్గు ఉత్పత్తి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5 మొదలైన దగ్గర నుంచి ఇప్పటి వరకు మార్చి 25, 2024న అత్యధిక ఉత్పత్తి ఉత్పాదకత సాధించిందని ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. 30లక్షల టన్నులకు గాను 34,25,895 టన్నులు సాధించినట్లు తెలిపారు. 116శాతంతో 6 రోజుల ముందుగానే చేరుకోవడం జరిగిందని చెప్పారు. రవాణాలో ఇప్పటి వరకు రోజుకు 10, లేదా 12 టన్నుల బొగ్గు మాత్రమే రవాణా చేసేది మార్చి 25, 2024న అత్యధికంగా రవాణా 16119 టన్నుల బొగ్గు రవాణా చేయడంలో సఫలీకృతం అయి సమష్టి కృషితో సత్ఫలితాలు సాధించిన ఓసిపి 5 అధికారులు, ఉద్యోగులు, యూనియన్‌నాయకులు, మహిళలు, కార్మికులు, సూపర్ వైజర్ స్టాఫ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, డిజిఎం రామస్వామి, మెనేజర్ అనిల్ గబాలే, గని యాక్టింగ్ మెనేజర్ గంధం రాములుకు జిఎం చింతల శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ఉద్యోగులు అందరూ రక్షతో విధులు నిర్వహిస్తూ ముందుకు సాగాలని జిఎం తెలిపారు.




# సకాలంలో అనుమతులు ఇవ్వండి

**- జాప్యం చేయవద్దు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు ప్రచారానికి సంబంధించి దరఖాస్తు చేసుకున్న వాటికి సకాలంలో అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మొదటి విడత పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ సిబ్బంది కేటాయింపునకు సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సువిధ కింద ఎన్నికల ప్రచారం, సభలు, సమావేశాలు, ర్యాలీలు జరుపుకునేందుకు అనుమతి కోసం రాజకీయ పార్టీల నాయకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు అధికారులు చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. తర్వాత వాటికి సంబంధించిన అనుమతులు వెంట వెంటనే ఇన్ టైంలో ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడ జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. దీంతోపాటు సువిధ కింద రాని వాటికి సంబంధించిన అనుమతులపై సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించాలని



తెలిపారు. ఎన్నికల కోడ్ను అధికారులు అందరూ పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అందరూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కోడ్ ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డీఆర్ఓ పవన్కుమార్, సీపీఓ కొమురయ్య, డీపీఓ రవీందర్, డీఐఓ శివరాములు, ఎస్వో దత్తారెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశమంతా మోడీ గాలి వీస్తోంది

**- చేరికలపై ప్రత్యేక దృష్టి పెట్టండి**

**- బీజేపీ మండల ఇంఛార్జీలకు దిశానిర్దేశం చేసిన బండి సంజయ్**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో ఏ సర్వే చూసినా కరీంనగర్లో బీజేపీ భారీ మెజారిటీతో గెలుస్తుందని నివేదికలు వస్తున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాల ఇంచార్జీలతో బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ భారీ మెజారిటీతో గెలిచే అవకాశం ఉందని, అన్ని



సర్వే నివేదికలు చెబుతున్నాయయని, బీజేపీ గెలుపులో ప్రధాన భూమిక మీదే అని, పోలింగ్ నాటికి ప్రతి ఓటర్ను 7 సార్లు కలవాలని, పోలింగ్ ఏజెంట్ల నియమాకంపై దృష్టి సారించాలని సూచించారు. చేరికలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, బూత్ కమిటీలను పటిష్టం చేయాలని, పన్నా ప్రముఖ్లను పూర్తిస్థాయిలో రంగంలోకి దించాలని, స్థానిక సమస్యల పరిష్కారంలో గత బీఆర్ఎస్తో పాటు కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను ప్రస్తావించాలని, పొన్నం, కేటీఆర్ ఒక్కటే అని, బండి సంజయ్ను ఓడించడానికి ఇద్దరూ కలిసి కుట్రలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సీహెచ్.విఠల్, జిల్లా ఇంచార్జ్ మీసాల చంద్రయ్య, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

**- షుగర్ ఫ్యాక్టరీ ఒక ఎన్నికల స్టంట్ - అరవింద్ సోషల్ మీడియా యాక్టర్**

**- ఎంపి అరవింద్ నిజామాబాద్కి చేసింది శూన్యం**

**- మాజీ ఎంపి కవిత హయంలోనే అభివృద్ధి**

**- ఇందిరమ్మ రాజ్యంలో రుణమాఫీ ఏమైంది..? - ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్రెడ్డి**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో వాగ్దానం చేసిన విధంగా ఆరు గ్యారెంటీలతో పాటు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేయాలని నిజాంబాద్ లోక్సభ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ బిఎల్ఎన్ గార్డెన్స్ లో జగిత్యాల రూరల్,అర్బన్ మండల ముఖ్య కార్యకర్తల,జగిత్యాల పట్టణ దేవిశ్రీ గార్డెన్స్ లో జగిత్యాల పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎంపి అభ్యర్థి బాజీ మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్లో గులాబి జెండా ఎగరేయాలని పార్లమెంట్లో తెలంగాణ వాణిని వినిపించాలంటే బిఆర్ఎస్ గెలవాలని, కాంగ్రెస్,బిజెపి డూప్లికేట్ పార్టీలు అని,అరచేతిలో స్వర్గం చూపే పార్టీ కాంగ్రెస్, బిఆర్ఎస్పార్టీని ఎన్నికల్లో ఎదుర్కొలేక తప్పుడు కేసులు,అరవింద్ ఒక సోషల్ మీడియా యాక్టర్ అని,ప్రజల చెవిలో పువ్వులు పెట్టే విధంగా జీవన్రెడ్డి మాటలు ఉన్నాయన్నారు.ప్రజలకు ఏమి చేయని అరవింద్కు ఎందుకు ఓటు వేయాలని అన్నారు.అరవింద్ మండలంలో ఏ ప్రాంతంలో తిరిగాడు.ప్రజల కష్టాలు చూసారా కనీసం నిధులు మంజూరు చేశారా అని ప్రశ్నించారు.ఎంపిని చేసింది ప్రజలకు ఆ ప్రాంతం అభివృద్ధి చేయాలని,అంతే కానీ కెసిఆర్,కవితని తిట్టడానికి కాదు అని అన్నారు.షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని శ్రీధర్బాబు,జీవన్రెడ్డి అంటున్నారు అని,ఫ్యాక్టరీ పాత డోర్లు తెరవడం తప్ప వారు చేసేది ఏమి లేదని ఎద్దేవా చేశారు.ప్రజలకు చెవిలో పువ్వులు పెట్టే విధంగా జీవన్రెడ్డి మాటలు వారికి షుగర్ ఫ్యాక్టరీ గురించి మొత్తం తెలుసు గతంలో వారు సభ్యులుగా ఉన్నారు.గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ గా ఉండి ప్రశ్నించే గొంతుక అని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో రుణమాఫీ చేస్తామని రేవంత్ హామీ ఇచ్చి,రైతులను మోసం చేస్తున్నారని అన్నారు.మేడిగడ్డ పిల్లర్ కుంగితే రిపేర్ చేసుడు మాని,ఇసుక అమ్మకం చేయవచ్చు అని,నీరులేక పంటలు పండకపోతే బోనస్ ఇచ్చుడు తప్పుతది అని కాంగ్రెస్ వక్ర పూరిత ఆలోచన అన్నారు.మాజీ ఎంపి కవిత నిజాంబాద్ పార్లమెంట్కి ఏం చేసింది.ఎన్ని నిదులు మంజూరు చేసింది ప్రజలకు తెలుసు.ఎన్నికల్లో బిఆర్ఎస్పార్టీని ఎదుర్కొలేకనే రేవంత్, మోడీ ఇద్దరూ అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి రెండు డూప్లికేట్ పార్టీలు.మోడీ,రాహుల్ ఇద్దరు ఢిల్లీలో కొట్లాడితే, రేవంత్ రెడ్డి మాత్రం బడే



బాయి చోటే బాయ్ అని మోడీని అంటున్నారు అని ప్రజలు గమనించాలని అన్నారు.నన్ను గెలిపిస్తే ఈ ప్రాంతం తరపున ప్రశ్నించే గొంతుక అవుతా ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తా అని అన్నారు. ఎమ్మెల్యే సంజయ్కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణ, రూరల్ మండలంలో బిఆర్ఎస్పార్టీకి మెజార్టీ ఇచ్చి ఇక్కడి నాయకులు గెలుపులో ప్రముఖ పాత్ర వహించారన్నారు.పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటా, రాజకీయం నా వృత్తి వైద్యం నా ప్రవృత్తి అని అన్నారు.వేరే పార్టీలకు వెళ్లే ఆలోచన లేదని,వట్టి పుకార్లు మాత్రమే నని కెసిఆర్ నాయకత్వంలో పనిచేసి ఎంపిస్థానం గెలిపిస్తామని అన్నారు. ప్రతిపక్షనాయకుడు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు కోసం ముఖ్యమంత్రిని కలవడం పరిపాటి అని అన్నారు.మిషన్ భగీరథ ద్వారా 30 సంవత్సరాలు మూలకు పడ్డ ధరూర్ క్యాంపు ట్యాంక్ను బాగుచేసుకున్నామన్నారు.900 మీటర్లు యావర్రోడ్డు వెడల్పు చేశామని, అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేశాం అని అన్నారు.4500 డబుల్బెడ్రూం ఇండ్లను నిర్మించామని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో పిల్లర్ రిపేర్ చేయకపోవడం వల్ల నేడు వేసవిలో నీటి కొరత వచ్చే పరిస్థితి ఉంది అని అన్నారు.పంటలు ఎండితే కాంగ్రెస్ ప్రభుత్వం కారణం అని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్రావు,జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంతసురేష్,మాజీ మంత్రి రాజేశంగౌడ్.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు గట్టుసతీష్,బాల ముకుందం,ఎంపిపి సంధ్యారాణి, సురేంధర్నాయక్, జెడ్పిటిసి మహేష్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ ఎంఎంసి చైర్మన్ రాధ రవీంధర్రెడ్డి,దశరథరెడ్డి,శీలం ప్రియాంకప్రవీన్, యూత్ అధ్యక్షులు సురేంధర్రెడ్డి,కత్రోజ్ గిరి,మహిళ అధ్యక్షురాలు కచ్చు లత, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, నాయకులు, యూత్ నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బందిచే మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** లోక్సభ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం పోలింగ్లో సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు.జగిత్యాల జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిదిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు (పివో) సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఎపివో) లను ,ఇతర పోలింగ్ అధికారులు (ఓపివో)లను ర్యాండమైజేషన్ నిర్వహించారు.రిజర్వ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ జరిపారు.వీరిలో పివోలు 1136 మంది,ఎపివోలు 1136,ఓపిఓలు 2272 మంది ఉన్నారు.పోలింగ్ సిబ్బందికి ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ విధుల కోసం నియమించబడిన సిబ్బందికి తక్షణమే ఉత్తర్వులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్కుమార్, శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతరావు,సంబంధిత తహశీల్దార్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు హకీమ్,తదితరులు పాల్గొన్నారు.

# వరి కోతల షెడ్యూల్ ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి**

**- ధాన్యం కొనుగోలు, తాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్తో వీడియో కాన్ఫరెన్స్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** యాసంగి 2023-24 ధాన్యం వరి కోతల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హైదరాబాద్లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళికపై జిల్లా కలెక్టర్తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ యాసంగి పంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వరి కోతల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేయాలని, ఎక్కడా కూడా ప్రజాప్రతినిధులు పాల్గొనవద్దని అన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేయబోయే 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం దిగుబడి ప్రకారం అవసరమైన మేర ప్యాడీక్లనర్లు, డిజిటల్ కాంటాలు, టార్పాలిన్లు ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ ప్రేమ్కుమార్, డిసిఓ శ్రీమాల, డిఆర్డిఓ రవీందర్, జడ్పి సిఈవో నరేందర్, మార్కెటింగ్ జిల్లా అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్ తదితరులున్నారు.

# ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎలక్షన్లు జరగాలి : సిఐ



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు జరగాలని జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్ అన్నారు. మంగళవారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సిఆర్‌పిఎఫ్ బలగాలు, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా పార్లమెంట్ ఎన్నికలు జరగాలని జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఫ్లాగ్ మార్చ్‌లో సిఆర్‌పిఎఫ్ ఆఫీసర్ ప్రదీప్, విజయ్ వాసావే ఇన్స్పెక్టర్, జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమార్, ఏఎస్ఐ రవి, స్పెషల్ యాక్షన్ టీం, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దేవతామూర్తుల ఊరేగింపు.. జలాధివాసం



**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో మంగళవారం శ్రీ రాజరాజేశ్వరి స్వామి ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా విగ్రహ ప్రతిష్ట లో దైవత మూర్తుల ఊరేగింపు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వేద పండితుడు బ్రహ్మశ్రీ కృష్ణ మూర్తి శర్మ ఆధ్వర్యంలో ఉదయం గోపూజ, రుతిక్వరణం, గణపతి పూజ, యాగశాల ప్రవేశంతో పాటు జలాధివాసం, తీర్థ ప్రసాదాలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మూల రజిత పూల్లారెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ చంద్రమొగిళి తో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దృశ్య శ్రావణంతో రైతులకు అవగాహన



**ఇబ్రహీంపట్నం, మార్చి 26, ప్రభాతవార్త:-**
మండల కేంద్రంలోని రైతు భవన్ వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం దృశ్య శ్రావణంతో రైతులకు అవగాహన కల్పించారు. సమగ్ర వ్యవసాయంలో భాగంగా పాడి పశువుల పెంపకం, గొర్రెల పెంపకం, కోళ్ళ పెంపకం, చేపల పెంపకంపై విభిన్న పద్ధతుల్లో చేసుకునే వ్యవసాయంపై శాస్త్రవేత్త గోవర్ధన్ అవగాహన కల్పించారు. డ్రోన్లతో వ్యవసాయం అనే అంశంపై ప్రదాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్‌రామ గోపాల వర్మ మాట్లాడుతూ వివిధ పంటలపై డ్రోన్ల ద్వారా పురుగు మందు పిచికారి చేసే విధానం, డ్రోన్ ద్వారా వరి సాగు చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి దీపిక, వ్యవసాయ విస్తరణ అధికారులు హరీష్, నరేష్, రవలిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ సిద్ధోగానికి ఎమ్మెల్యే కేటీఆర్‌కు ఆహ్వానం

**తంగళ్ళపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:-**



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆద్వర్యంలో జరిగే ఎల్లమ్మ సిద్ధోగానికి రావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌ని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు అమ్మవారం పసుపు, కుంకుమతో పాటు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజల వద్దకు వెళ్తేనే.. ప్రజా సమస్యలపై అవగాహన

**-ఎమ్మెల్యే డా॥సంజయ్**



**మెటుపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:-**
ప్రజాప్రతినిధులు ప్రజల వద్దకు వెళితేనే వారి సమస్యలపై అవగాహన కలుగుతుందని,వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని కోరుట్ల ఎమ్మెల్యే డా॥ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో భాగంగా మెటుపల్లి పట్టణంలోని 23వ వార్డులో ఎమ్మెల్యే సంజయ్ మంగళవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులో పర్యటించి త్రాగునీటి, మురికి కాలువ, తదితర సమస్యల గురించి వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల వద్దకు వెళ్ళి తెలుసుకొని, పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అద్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, కౌన్సిలర్లు బజ్జెల బుచ్చి రెడ్డి, బంగారుకాళ్ళ కిషోర్, నాయకులు బజ్జెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బిఆర్ఎస్ నాయకులు



**కమలాపూర్, ప్రభాత వార్త:**
హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ నివాసం సింగపూర్ లో కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానిపర్తి గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు వడ్లకొండ సంతోష్ గౌడ్, మాల మహానాడు గ్రామ అధ్యక్షులు కోడిగుటి సంతోష్, ఇసంపల్లి సురేష్ లు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రణవ్ వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు తౌటం రవీందర్, బాలసాని రమేష్, దేశిని ఐలయ్య గౌడ్, పోడేటి బిక్షపతి, నాంపల్లి ప్రభాకర్, పెరుమాండ్ల పరశురాములు, శివకృష్ణ, ఇంద్రసేన, దేశి ప్రవీణ్, మేకల రాజు తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఆర్‌డివో రమేష్ బాబు



**కమలాపూర్, ప్రభాత వార్త:**
పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గం హన్మకొండ జిల్లా ఉప్పల్, కమలాపూర్ పోలింగ్ స్టేషన్లను హుజురాబాద్ ఆర్‌డివో రమేష్ బాబ, మండల తహశీల్దార్ మాధవి లు పరిశీలించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఆర్‌డివో రమేష్ బాబు మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు, పోలీసులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ ను పరిశీలించి అక్కడ కనీస వసతులు ఉన్నాయా లేదా అనే విషయాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో రమేష్ బాబు, తహశీల్ధార్ మాధవి, ఆర్ఐ అశోక్ రెడ్డి, సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో ముమ్మరంగా తనిఖీలు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గోదావరిఖని టూటౌన్ సిఐ బి.రవీందర్ యైటింక్లయిన్‌కాలనీలో తనిఖీలు ముమ్మరం చేశారు. మంగళవారం రాత్రి సిఐ తన సిబ్బందితో కలిసి కాలనీలోని పరిసర ప్రాంతాలలో పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనబడితే వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఏదైనా విలువైన సమాచారం ఉంటే సిఐ నెంబర్ 8712656520కు కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సిఐ వెంట ఎస్ఐలు వెంకటేష్, సనత్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణా రెడ్డిలు ఉన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి

### మేయర్‌కు వినతి అందజేసిన నాయకులు



గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మహనీయులైన బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతి రావు పూలే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఘనంగా జయంత్యుత్సవాల నిర్వహణకు చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతి అందించిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు పులి మోహన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్లు ఇరుగురాల్ల క్రిష్టయ్య, గద్దల శశిభూషణ్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కో కన్వీనర్ పంజా అశోక్, గొర్రె నర్సింగ రావు, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల సమ్మయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కల్వల రాజేశం, పర్లపల్లి బాబు, పుల్లూరి మహేందర్, పెరిక రవి తదితరులున్నారు.

## ఈ నెల 28న సంకటహర చతుర్థి

కొత్తగూడెం, మార్చి 26 - ప్రభాతవార్త:
పట్టణంలోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతీ నెలలో జరిగే మాదిరిగా ఈ నెలలో కూడా ఈ నెల 28వ తేదీ గురువారం నాడు సంకటహర చతుర్థి నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో సులోచన తెలిపారు. ఉదయం 7 గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకం, 9.30 గంటలకు లక్ష్మీగణపతి హోమం, సాయంత్రం 6.30 గంటలకు సంకటహర గణేశ చతుర్థి వ్రతం, రాత్రి 8.30 గంటలకు తీర్థప్రసాద వితరణ, అన్న సమారాధన దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీలు



గోదావరిఖని, ప్రభాతవార్త.
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గోదావరిఖని గోదావరి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ జె.అరుణశ్రీ, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, తహశీల్దార్ కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వాహనాలను తనిఖీ చేశారు. ఓటర్ల ప్రలోభాలకు గురి చేసే డబ్బు, మద్యం, ఇతర వస్తువుల రవాణాపై దృష్టి సారించి, పట్టుకొని స్వాధీనం చేసుకోవాలని అన్నారు. 50వేలకు మించి నగదు తీసుకెళ్లరాదని, ఒకవేళ పట్టుబడితే డబ్బులు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## ప్రజల భద్రతకి భరోసా కల్పించడమే పోలీస్ కవాతు

### పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ



పెద్దపల్లి, ప్రభాతవార్త.
రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు అభద్రతకు గురి కాకుండా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవటానికి వారిలో భరోసా కల్పించడానికి పట్టణంలో పోలీస్ కవాతు నిర్వహించినట్లు పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ పేర్కొన్నారు. కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు గురువారం సాయంత్రం పట్టణంలో కవాతు నిర్వహించారు. కవాతును ఏసిపి జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల ద్వారా ఈ కవాతు కొనసాగింది. ఈ సందర్భంగా ఏసిపి కృష్ణ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా సమస్యాత్మక ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. కవాతులో సిఐ ఆర్.కృష్ణ, లక్ష్మణ్ రావుతోపాటు పెద్దపల్లి సబ్ డివిజన్‌లోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టెట్ ఫీజును వెంటనే తగ్గించాలి

### 200 నుంచి వెయ్యికి పెంచడం అన్యాయం

### సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త.
టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) ఫీజును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని సమతా సైనిక్ దళ్ మార్షల్ దుర్గం నగేష్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెట్ ఫీజు 2వందల నుంచి వెయ్యికి పెంచడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 27 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుందని, అయితే ఈసారి అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడంతో నిరుద్యోగుల పైన ఫీజు భారం మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. టెట్ పరీక్ష ఫీజు 2021లో రూ.200, 2022లో రూ.300, గతేడాది 2 పేపర్లకు కలిపి 400 ఫీజు ఉండేదని, ఈ నోటిఫికేషన్‌లో ఒక పేపర్‌కు దరఖాస్తు చేసుకుంటే వెయ్యి, రెండు పేపర్లకు 2వేలు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. ఒకేసారి ఫీజు పెంచడం కారణంగా అభ్యర్థులు అనేక రకాలుగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందికి గురవుతారని, ప్రభుత్వం నిరుద్యోగులపైన అప్లికేషన్ల పేరుతో వసూలు చేసేటువంటి వైఖరి సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోటీ పరీక్షలకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులు వసూలు చేయమని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి, నేడు అప్లికేషన్ల ఫీజు పేరుతో భారీగా వసూలు చేయడం నిరుద్యోగ యువతకు అన్యాయం చేయడమే అని అన్నారు. వెంటనే టెట్ అప్లికేషన్ ఫీజు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## 10వ తరగతి భౌతిక, రసాయన శాస్త్రం పరీక్షకు 7,716 మంది హాజరు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
10వ తరగతి భౌతిక, రసాయన శాస్త్రం పరీక్షకు 7,716 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మంగళవారం నిర్వహించిన పదవ తరగతి భౌతిక, రసాయన శాస్త్ర పరీక్షలో 7,728 మంది విద్యార్థులకు గాను 7,716 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.8శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 12 పరీక్ష కేంద్రాలు, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 3 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 పరీక్షా కేంద్రాలను, డిఈవో 3 పరీక్షా కేంద్రాలను సందర్శించారని, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, భౌతిక రసాయన శాస్త్రం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డిఈవో మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## నగర పాలక సిబ్బంది తనిఖీలు



గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది మంగళవారం నగరంలో వివిధ చోట్ల తనిఖీలు నిర్వహించి, నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం చేసుకున్నారు. రామగుండం, ఎన్టీపీసీ, గోదావరిఖని చౌరస్తా ప్రధాన రోడ్ల వెంబడి ఉన్న కర్రీ పాయింట్లు, హలీమ్ కేంద్రాల వారికి ప్లాస్టిక్ వాడవద్దని అవగాహన కల్పించారు. థర్మాకోల్‌తో తయారు చేసిన ప్లేట్లలో కూడా ఆహార పదార్థాలు వడ్డించరాదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మధూకర్ తదితరులున్నారు.

## మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలి

### - చైర్మన్ ఎడవెల్లి నవీన్ - టాస్క్ ఆధ్వర్యంలో మూడు రోజుల వర్క్‌షాప్ ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త.
మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ విద్యార్థులకు సూచించారు. టాస్క్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల వర్క్‌షాప్ మంగళవారం ప్రారంభం అయ్యింది. ప్రోగ్రామింగ్ ఎసెన్షియల్ ఇన్ పైథాన్ జాంగో అను అంశంపై ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు. టాస్క్ రిసోర్స్ పర్సన్ రత్న ప్రియ మాట్లాడుతూ కళాశాలలో అత్యాధునికమైన లాబోరేటరీ సౌకర్యాలు కల్పించబడ్డాయని కొనియాడారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునికమైన ల్యాబోరేటరీలు ఏర్పాటు చేశామని తెలిపారు. కళాశాల డైరెక్టర్ ఎ.నవత మాట్లాడుతూ విద్యార్థులు దీర్ఘకాల వృద్ధికి ఇటువంటి వర్క్‌షాప్‌లు ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ విద్యార్థులు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ యొక్క నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవడంలో భాగంగా ఇటువంటి వర్క్‌షాప్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. ఇందులో భాగంగా అకౌంట్స్ ఆఫీసర్ పి.నవీన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సంఘబంధాలలో విబికేల అవినీతిపై విచారణ జరపాలని,కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఆత్మకూర్(ఎస్),26,మార్చి,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామంలో సంఘబంధాలలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని పాతర్లపహాడ్ సంఘబంధాం సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.పాతర్లపహాడ్ గ్రామంలో విలేజ్ బుక్ కీపర్(విబికె)లుగా గుంటూరు తిరుమలమ్మ,మద్దికుంట్ల రాధ, కొప్పుల మానసలు సంఘబంధంలో పని చేస్తున్నారని గత 10 సంవత్సరాలుగా వారు చెప్పిందేవేదంగా అమాయకులైన చదువురాని సంఘబంధ సభ్యుల బుక్కులను దగ్గర పెట్టుకుని వారిచేత సంతకాలు పెట్టించుకుంటున్నారని, పొదుపులో అప్పు తీసుకుంటే పర్సంటేజి రూపంలో ఇవ్వాలని,లేదంటే లోన్‌లు ఇవ్వమని బెదిరిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ఎలాంటి అర్హతలు లేకున్నా వీరు విబికెలుగా కొనసాగుతున్నారన్నారు.రెండు సంవత్సరాలకు ఒకసారి నూతన బాడిని ఎన్నుకోవాల్సి ఉండగా, నిబంధనలను తుంగలో తొక్కుతున్నారన్నారు.అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి,కోశాధికారి, కార్యదర్శి విబికెలను అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించి వెంటనే నూతన బాడీని ఏర్పాటు చేయాలన్నారు.తాళ్ల సింగారం గ్రామంలో ఎస్‌బిఐ శాఖలో దాదాపు 3కోట్ల రూపాయల అవినీతి జరిగిందని వార్తాపత్రికల్లో వచ్చాయన్నారు.గ్రామ సమభావనా సంఘాలలో పొదుపు చేస్తున్న మహిళా సంఘాలు 77 ఉన్నాయి.ఇవి అన్ని కలిపి 3సంఘ బంధాలుగా ఆర్థిక లావాదేవీలు జరుపుతున్నారని అన్నారు .ఎస్‌బి ఐఅకౌంట్‌లో లక్ష రూ పాయలు జమ



అయ్యాయని, అందులో తమ గ్రూప్ అధ్యక్షురాలు అకౌంట్‌కు 49 వేలు జమ అయినట్లు వచ్చిందని,మిగతా రూపాయలు ఎవరికీ జమ కాలే దని, లక్ష రూపాయలు సం ఘ ంబంధం విబికె గుంటూరు తిరుమలమ్మ మమ్మల్ని బ్యాం కువారిని మోసం చేసి,అట్టి రూపాయలను డ్రా చేసుకుని స్వప్ర యోజనాలకోసం వాడుకుంటుందని,ఈ విషయంపై బ్యాంకు మేనేజర్‌ను సంప్రదించగా, విబికె తీసుకున్నదని చెప్పారన్నారు.దీంతో విబికెను నిలదీయగా,దుర్బాషలాడినట్లు తెలిపారు.ఈ ముగ్గురు విబికెలు చేస్తున్న అవినీతిపై జిల్లా ఉన్నతాధికారి విచారణ జరిపి దోషులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పులి వినోద,బోలక పద్మ,భీమగాని రాధమ్మ, గాదగాని శోభ,పబ్బతి గంగమ్మ, యమగాని లక్ష్మి,గుంటూరు లలిత,గంగపురి స్వర్ణ,తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త



## ఎరువుల దుకాణాల తనిఖీ

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కాట్నుపల్లి చొప్పదండి రుక్మాపూర్ ఆర్నకొండ గ్రామాలలో ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి వంశీకృష్ణ ఆకస్మికంగా తనికి చేశారు. ఈ సందర్బంగా ఫైవ్యాస్ యాప్ ద్వారా తనికి నిర్వహించారు. దుకాణంలోని స్టాక్ రిజిస్ట్రార్‌లను పరిశీలించారు. నకిలి ఎరువులుగాని, నకిలి విత్తనాలను క్రయ విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యం

**నూతనకల్,26,మార్చి,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే కాకుండా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తోనుకునూరు సైదులు గౌడ్ మంగళవారం పేర్కొం న్నారు.ం ాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పాలన చేపట్టిన వంద రోజుల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలలో 5 గ్యారెంటీలను అమలు చేశారన్నారు. నూతనంగా గృహ నిర్మాణానికి అవసరమయ్యే ఇసుకను సమీప ప్రాంతంలోని వాగులనుండి తీసుకువెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్‌లను ఆదేశించడం అభినందనీయం అని అన్నారు.గత ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులే ఇసుక దందా చేసిన రోజులలో సామాన్య ప్రజలు పడిన ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేయడానికి అనుమతి ఇవ్వడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## మాయమైన ఇసుక దంపు

**తిరుమలగిరి, మార్చి 26, ప్రభాతవార్త:-**



తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో బిక్కిరూ వాగు నుండి అక్రమంగా ఇసుకను తీసి మామిడి తోటలో డంపు చేశారు. ఇసుక దంపు చేశారని గ్రామస్తులు ఫిర్యాదు చేయగా రెవెన్యూ అధికారులు వచ్చి డబ్బులు సీజీ చేశారు. మంగళవారం ఉదయం డంపు చేసిన ఇసుకను వేలంపాట ద్వారా అమ్ముతామని రెవెన్యూ అధికారులు పేపర్లో ప్రకటన ఇచ్చారు. తీరా మంగళవారం ఉదయం వేయడం లేదని ప్రకటించారు. వేలం వేయడానికి వచ్చినవారు వెళ్ళిపోయారు తీరా సమయానికి ఇసుక డంపును స్థానికులు కొద్దిమంది సిసి రోడ్ల నిర్మాణంలకు అవసరమని విక్రయించినట్లు ప్రకటించారు. ఇసుక డంపులు వేలంపాట వేయకుండా అమ్మడం వెనుక మతలబ్ ఏమిటని అర్థం కావడంలేదని ఈ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వెలం వేస్తే ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వచ్చేదని స్థానికులు ఆరోపిస్తునారు. ఇసుక డంపు విషయంలో డబ్బులు చేతులు మారాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు ఈ సంఘటనపై జిల్లా ఆధికారులకు ఫిర్యాదు చస్తామని స్థానికులు చెప్తున్నారు. ఇసుక డంపుపై అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్థులు కోరుతూన్నరు. ఎదొచ్చగా అక్రమ ఇసుక రవాణా. తిరుమలగిరి మండలంలో అనంతారం నందపురం తాటిపాముల గ్రామాల నుండి బిక్కిరి వాగు నుండి ప్రభుత్వ అనుమతుల పేరుతో వందల ట్రిప్పులలో ఇసుక రవాణా సాగుతుందని అక్రమ రవాలను అధికారులు డబ్బులు తీసుకొని పర్మిషన్ ఇస్తున్నారని ఇక్కడ ప్రజల ఆరోపిస్తున్నారు. ఇతర మండలాలకు తరలించి వేలాది రూపాయలు కొల్లగొడుతున్నారని ఇప్పటికైనా అధికారులు అడ్డగోలుగా పర్మిషన్ ఇవ్వొద్దని అధికారులను ఈ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో జ్ఞాన సరస్వతి సేవాదల్ సేవలు



**చొప్పదండి ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా లోని దర్మపురి లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్బంగా చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయం, జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు పాల్గొని వారి సేవలను అందించారు. ఈ మేరకు జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు 47 మంది లక్ష్మి నర్సింహస్వామి ఆలయంలో పలు చోట్ల వారి సేవలను అందించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకున్నారు. సేవ చేయడంలో ఎంతో ఆత్మ సంతృప్తి ఉంటుందని సేవాదళ్ సభ్యులు తెలిపారు.

## ఘనంగా దుర్గామాత మహోత్సవం

**తిరుమలగిరి, మార్చి 26, ప్రభాతవార్త:-**



తిరుమలగిరి మండలం కోట్యా నాయక్ గ్రామ పంచాయతీ పరిధిలోని గుడిబండ తండాలో మంగళవారం నాడు దుర్గామాత మహోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు దుర్గామాత మహోత్సవ పర్వదినం సందర్భంగా గిరిజనులు ప్రజలు గ్రామంలో దుర్గామాతకు బోనాలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ఇళ్ళ ముందు మామిడాకుల తోరణాలతో అలంకరించి దుర్గామాతకు బోనాలతో ఊరేగింపుగా వెళ్ళి నైవైద్యాన్ని సమర్పించారు సందర్భంగా గిరిజనులు సాంప్రదాయ నృత్యంలో చేసుకుంటూ విధులలో ప్రదర్శనగా వెళ్ళి దుర్గామాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దరవత్ జుమ్మిలాల్ నాయక్, కోటియా నాయక్ తండా మాజీ సర్పంచ్ ధరావత్ హైమావతి రామోజీ, సుంకరి జనార్ధన్,దాచేపల్లి వెంకన్న, తిరుమణి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా అధికారి కుమార స్వామి

**నాగారం, మార్చి 26, ప్రభాతవార్త:-**

రాష్ట్ర ప్రభుత్వం పశువుల్లో వచ్చే గాలు కుంటు వ్యాధి నివారణకు అందించే ఉచిత టీకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి కుమారస్వామి అన్నారు. ఈ సందర్భంగా 350 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాసంచాలకులు వెంకన్న తుంగతుర్తి సహాసంచాలకులు రవి ప్రసాద్ డాక్టర్ బత్తుల రవి, ఫణిగిరి ఎల్ఎస్ఎటి మురళి, అటెండర్ మధుసూదన్ మరియు గోపాలమిత్ర లింగమల్లు తదితరులు పాల్గొన్నారు



## ఎన్నికల నిబంధనలను విధిగా పాటించాలి

**త్రిపురారం,26,మార్చి,ప్రభాతవార్త:**

ప్రశాంతమైన,పారదర్శక ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను విధిగా,తుచ తప్ప కుండా పాటించాలని ఎస్ఐ కైగూరి వీర శేఖర్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఆదర్శ ప్రవర్తన నియమావళి అమల్లో ఉందని, దానిని అమలు చేసేందుకు పోలీస్ శాఖ పరంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి పటిష్ట నిఘా పెంచిందన్నారు.అందులో భాగంగా వాహన తనిఖీలలో భాగంగా అక్రమ మద్యం,డబ్బు తరలించకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతోపాటు పెట్రోలింగ్ పెంచ పొందాలన్నారు. 50 వేలకు మించి నగద తరలించేవారు సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించడంతోపాటు తీవ్రమైన నేరాలకు పాల్పడినవారు, రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచినట్లు తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల నిబంధనలను అమలు పరిచే క్రమంలో పోలీసులకు సహ కరించాలాన్నరు. గ్రామాలలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

## భువనగిరి ఎంపి టికెట్ చెవిటి వెంకన్నయాదవ్‌కు ఇవ్వాలి

**నూతనకల్,26,మార్చి,ప్రభాతవార్త:**

భువనగిరి పార్లమెంటు టికెట్ బిసి బిడ్డ అయిన చెవిటి వెంకన్నయాదవ్‌కు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జటంగి గణేష్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,రైతు బిడ్డ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని దశాబ్దాల కాలంగా పార్టీ నిర్మాణం కోసం ప్రాణాలు సైతం అడ్డుపెట్టి నిరంతరం ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న చెవిటి వెంకన్న యాదవ్‌కు భువనగిరి ఎంపి టికెట్‌ను కేటాయించాలన్నారు., లింగయ్య,సతీష్,భూపతి వెంకన్న,మురళి ,వీరయ్య, లింగయ్య,స తీష్,సంతో ష్,తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో నేటి నుంచి 5 రోజుల పాటు శివ కల్యాణోత్సవాలు



ఉత్సవాలకు ముస్తాబైన రాజన్న ఆలయం

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి ఐదు రోజుల పాటు ఆది దేవుడి కల్యాణ వేడుకలు జరుగనున్నాయి. వేడుకలకు ఆలయం ముస్తాబవుతోంది. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఐదు రోజుల పాటు ఆర్జిత సేవలను నిలిపి వేయనున్నారు. శివ కల్యాణ వేడుకల సందర్భంగా ఆలయంలో ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. 28న పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కల్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది. 30న స్వామివారి రథోత్సవం, వసంతోత్సవం నిర్వహిస్తారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో జరిగే శివ కల్యాణంకి ఒక ప్రత్యేకత ఉంది. దేశంలోని అన్ని శైవ క్షేత్రాలలో మహాశివరాత్రి రోజున శివుని కల్యాణం జరుపుతారు. వేములవాడ రాజన్న ఆలయంలో మాత్రం మహాశివరాత్రి తర్వాత శివ కల్యాణం నిర్వహించడం అనాదిగా ఆనవాయితీగా వస్తోంది. వేములవాడ ఆలయంలో వైదిక స్మార్త ఆగమనాన్ని అనుసరించి పూజలు చేస్తుంటారు. మహాశివరాత్రి రోజున శివుడి పుట్టిన రోజుగా భావించడంతో ఆ రోజు కల్యాణం నిర్వహించరు. మహాశివరాత్రి తర్వాత కామదహనం అనంతరం శివ కల్యాణ వేడుకలను నిర్వహిస్తారు. ఆది దేవుడైన శివుడు తపస్సులో ఉంటే సృష్టి జరగదన్న భావనతో దేవతలు ఆయనకు కోరికలు కలగాలని మన్మధబాణం సంధిస్తారు. శివుడి ఆగ్రహంతో మన్మధుడు బస్మం అవుతాడు. మన్మధబాణం కోరికలతో శివుడు పార్వతిని పెళ్లి చేసుకుంటాడని శివపురాణంలో ఉన్నట్లుగా అర్చకులు చెబుతున్నారు.

## నిరుపేద యువతీ వివాహానికి పుస్తె మట్టెలు

### అందజేసిన ముస్తాబాద్ ఎంపీపీ జనగామ శరత్ రావు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన మద్దికుంట లత పోషయ్యల కూతురు పద్మ వివాహం ఈ నెల 30న జరుగనుంది. మద్దికుంట లత పోషయ్యల నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తూ వారి కూతురు పద్మ వివాహానికి గాను ముస్తాబాద్ ఎంపిపి జనగామ శరత్ రావు పుస్తె మట్టెలను అందించారు. ఈ మేరకు మంగళవారం ఆ పుస్తె మట్టెలను మద్దికుంట లత పోషయ్య, కూతురు పద్మకు మంగళవారం బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడిచెర్ల దేవయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తడెపు ఎల్లం, కొమ్మటి రాజమల్లు, లక్ష్మణ్ గుప్తా, పోతారం సతీష్, బాల కొమురయ్య, భారత్, శ్రీకాంత్, లింగం, బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ బద్దిపడిగే నందు ఉన్నారు. పుస్తె మట్టెలను అందజేసి, వివాహానికి భరోసాగా నిలిచిన ఎంపిపి జనగామ శరత్ రావుకు నిరుపేద కుటుంబానికి చెందిన మద్దికుంట లత పోషయ్యలు, వారి కూతురు పద్మ కృతజ్ఞతలు తెలిపారు.



## ఇంటి నిర్మాణాలకు ఇసుక అందించేందుకు సిఎం తీసుకున్న నిర్ణయం మంచిది



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ఇసుక మాఫియాను అరికడుతూ, పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి డిడిలు లేకుండా నేరుగా ఇంటి నిర్మాణాలకు ఇసుక అందజేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చాలా మంచి నిర్ణయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, జడ్పిటిసి గుండం నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు ఇష్టానుసారంగా ఇసుక విషయంలో క్వారీలంటూ, గవర్నమెంట్ ఆఫీస్‌ల పర్మిషన్ అంటూ ఇసుకను యధేచ్ఛగా అమ్ముకుందని, అంతేగాకుండా ఇసుక అక్రమ రవాణా సైతం జరిగిందని ఆరోపించారు. ఇసుక అక్రమంగా తరలించడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి, ఎంతో మంది తమ ప్రాణాలను సైతం కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. కొంత మంది అప్పటి నాయకులు అక్రమంగా ఎక్కడ పడితే అక్కడ ఇసుక తరలించడం, అడ్డు వచ్చిన వారిపై కేసులు పెట్టించి తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన వైనం మనం చూశామని వారు ఆరోపించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పేదల ప్రజల ఇంటి నిర్మాణాల కోసం ఇసుక అందించడానికి తీసుకు నిర్ణయం పట్ల ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెలి శ్రీనివాస్, వెలుగుల రామ్ రెడ్డి, ముచ్చుడి బాల్ రెడ్డి, రంజన్ నరేష్, తలారి నర్సింలు, కొమురయ్య, శీల ప్రశాంత్, కొమురయ్య, కొండల్ రెడ్డి, కొప్పు రమేష్, సద్ది మధు, ఆంజనేయులు తదితరులున్నారు.

## పోచమ్మ బోనాల వేడుకల్లో మనోహర్ రెడ్డి

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో రెడ్డి కుల సంఘం ఆధ్వర్యంలో కుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన పోచమ్మ బోనాల పండుగలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు దారం రాజశేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజ్ రెడ్డి, దారం కావ్యశ్రీ బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాంరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, నాయిని జలంధర్ రెడ్డి, మల్లారెడ్డి, శ్యామ్ రెడ్డి, దేవారెడ్డి, బాపు రెడ్డి, మహేష్, శ్రీధర్, తిరుపతి, ఇందూరి మధు, బొడిగే అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## సైడ్‌డ్రైన్, బస్టాండ్, మూత్రశాల, కరెంటు లైను ఏర్పాటు చేయాలి

*ములకలపల్లి, మార్చి 26 ప్రభాతవార్త :*

ములకలపల్లి మండల కేంద్రంలో సైడ్‌డ్రైన్, 33/11కేవీ కరెంటు లైన్ మార్పు, మూత్రశాల, బస్టాండ్ తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ములకలపల్లి మండల అఖిలపక్ష నాయకులు మంగళవారం అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించి ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ సమస్యలను తీసుకువెళ్లి అభివృద్ధికి సంబంధించి నిధులు తీసుకువస్తానని, మీరు అడిగిన సమస్యలను పరిష్కరించే బాధ్యత నాదంటూ వారికి హామీ ఇచ్చారు. వినతిపత్రం అందించిన వారిలో కాంగ్రెస్ మండల నాయకులు పువ్వాళ్ల మంగపతి, డాక్టర్ వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, పువ్వాల లలితారావు, సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, ఊకంటి రవి, ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు నూపా భాస్కర్, కల్లూరి కిషోర్, వర్తకసంఘ నాయకులు కొదుమూరి వీరగోపాల్ ఉన్నారు.



# వేములవాడ వార్త

వేములవాడ, కోనారావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్

## మర్రిగడ్డలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో పోచమ్మ బోనాల పండుగను మంగళవారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగను చేపట్టారు. ఈ సందర్భంగా రెడ్డి కుల సంఘం మహిళలు ఇంటికొక బోనాన్ని డప్పుచప్పుల్లతో పోచమ్మ తల్లికి సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. బైండ్లవారి నృత్యాలు ఆకట్టుకున్నాయి. బోనాల పండుగ వేడుకల్లో జడ్పిటిసి నాగం కుమార్, రెడ్డి సంఘం మండల అధ్యక్షులు దూది శ్రీనివాస రెడ్డి, నాయకులు సంతపూరి బాలు, ఏ రెడ్డి మల్లారెడ్డి, దారం హనుమంత రెడ్డి, బాల్ రెడ్డి, పొద్దు పొడుపు లింగారెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, ఇందూరి మధు, ధర్మపురి శ్రీనివాస్, పెద్ద ఎత్తున రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి, జడ్పి చైర్మన్



ముత్తారం, ప్రభాతవార్త.

సీతంపల్లి గ్రామానికి చెందిన లింగం శ్రీనివాస్, నూనేటి రామయ్య అనారోగ్యంతో బాధ పడుతుండగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మంగళవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. అలాగే గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన లింగం పోచమ్మ కుటుంబాన్ని వారు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్, ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, నాయకులు కన్నూరి ఓదెలు, రావుల కుమార్, జక్కుల సదయ్య, కూరాకుల ఓదెలు, మామిడి సంపత్ ఉన్నారు.

## క్రీడాపాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

పాల్వంచ రూరల్, మార్చి 26 – ప్రభాతవార్త:

క్రీడా పాఠశాల కిన్నెరసానిలో క్రీడాపాఠశాలల ఎంపికల్లో భాగంగా ఫైనల్ ఎంపిక ప్రక్రియను మంగళవారం అధికారులు చేపట్టారు. క్రీడల అధికారి బొల్లి గోపాలరావు, హెచ్ఎం చందు పాల్గొని ప్రారంభించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, భద్రాచలం ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ ఆదేశాల మేరకు 2024-25 విద్యా సంవత్సరం గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మోడల్ క్రీడా పాఠశాల బాలురు కిన్నెరసాని, బాలికలు కాచనపల్లిలో 6వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలు పొందనున్నారు. మొదటి రోజు ఎంపికలు విజయవంతంగా పూర్తయ్యాయి. బాలబాలికలు కలిపి 110 మంది హాజరయ్యారు. ఎంపికలకు పర్యవేక్షకులుగా కొమరం, వెంకటనారాయణ, ఏఎస్‌వో నాగేశ్వరరావు, బాలుర ఇంచార్జి బుగ్గ వెంకటేశ్వర్లు, రాంబాబు, కోచ్‌లు నాగరాజు, వాసు పాల్గొన్నారు.

# మార్పు అంటే మళ్లీ రైతుల ఆత్మహత్యలా...

## వంద రోజుల్లో 138 మంది రైతుల ఆత్మహత్యలు
## బిఆర్ఎస్ హయాంలో తాగు, సాగునీటి కష్టాలు లేవు
## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతుల కంట కన్నీరు
## మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల



**ముత్తారం, ప్రభాతవార్త:**
మార్పు అంటే మళ్లీ రైతుల ఆత్మహత్యలా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. మంగళవారం ముత్తారం మండలం సీతంపల్లి, రామకృష్ణాపూర్ (ఇప్పల్లపల్లి) గ్రామాల్లో ఎండిన పంట పొలాలను జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్పు కావాలి... కాంగ్రెస్ రావాలి అంటే గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న సమయంలో తెలంగాణలో సాగునీరు అందక, పంట పొలాలు ఎండి, రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులా అని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రగతి మాట పక్కన పెడితే 138 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. తెలంగాణలో మళ్లీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రైతాంగం ఎదుర్కొన్న పరిస్థితులు మళ్లీ ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కాళేశ్వరం ప్రాజెక్ట్ చేపట్టి తెలంగాణను సస్యశ్యామలంగా తీర్చిదిద్ది ప్రజలకు తాగు, రైతులకు సాగునీటి కష్టాలు లేకుండా చేశారని అన్నారు. యాసంగి పంటకు సాగునీరు ఇవ్వలేమని ముందుగానే కాంగ్రెస్ ప్రభుత్వం, పాలకులు ప్రకటిస్తే రైతులు పంటలు సాగు చేసి నష్టపోయే వారు కాదని అన్నారు. సాగునీరు అందిస్తామని చెప్పడంతోనే రైతులు పంటలు సాగు చేసుకున్నారని, ఈనాడు సాగునీరు ఇవ్వమంటే ఇవ్వలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రైతుల కంట కన్నీరు పెట్టిస్తుందని, ఇక భవిష్యత్ ఎలా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే ఎండిపోయిన పంటలకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

### రైతులకు న్యాయం చేసేంత వరకు పోరాడుతాం
### : పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్

నష్టపోయిన రైతులకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించి న్యాయం చేసేంత వరకు బిఆర్ఎస్ పక్షాన పోరాడుతామని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఓ వైపు రాష్ట్రంలో సాగునీరు లేక పంటలు ఎండిపోయిన రైతులు కన్నీరు పెట్టుకుంటుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం హోళీ సంబురాల్లో మునిగిపోయారని ఎద్దేవ చేశారు. రైతులు ఎన్ని కష్టాలు పడ్డ ఈ ప్రభుత్వానికి అవసరం లేదని అన్నారు. పంటలు ఎండిపోయి కష్టాల్లో ఉన్న రైతులను కలిసి ధైర్యం చెప్పాలని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు తాము ఎండిన పంటలను పరిశీలించి, రైతులకు ధైర్యం చెబుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్, సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, ఖమ్మంపల్లి ఎంపిటిసి అల్లం తిరుపతి, సీతంపల్లి మాజీ ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, నాయకులు కన్నూరి ఓదెలు, రావుల కుమార్, జక్కుల సదయ్య, కూరాకుల ఓదెలు, మామిడి సంపత్, లింగం చిన్నమల్లయ్య తదితరులున్నారు.

# బ్రిటీష్ వారు 'మహర్ రెజిమెంట్' పెట్టారు

## బీమా కోరే గావ్‌లో 500 మంది వీర పోరాటం చేసిన నా జాతి
## గుమ్మడి కుమారస్వామి చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి
## విలేకరులతో మహర్ నేతకాని జాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ వెల్లడి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
అణగారిన వర్గాల కనీస హక్కుల కోసం చారిత్రాత్మక పోరాటాలు నిర్వహించిన జాతుల చరిత్రపై ఎలాంటి అవగాహన లేకుండా మాట్లాడే గుమ్మడి కుమారస్వామి లాంటి నాయకులు ఇప్పటికీ అయిన చరిత్ర గురించి కనీస అవగాహన కోసం కొంత తెలుసుకోవాలని మహర్ నేతకాని జాతీయ స్టీరింగ్ కమిటీ అభిప్రాయపడింది. గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడి కుమారస్వామి విలేకరుల సమావేశంలో తమ సామాజిక వర్గం అయిన మహర్ నేతకాని వారి గురించి చేసిన వ్యాఖ్యలను మహర్ నేతకాని సామాజిక వర్గం జాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారు కనకయ్య, రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఏసుకూరి రాయమల్లు తీవ్రంగా ఖండించారు. ఒక రాజకీయ అంశం కోసం కులాలను తక్కువ చేసి మాట్లాడటాన్ని వారు తీవ్రంగా పరిగణించారు. తమ సామాజిక వర్గం బ్రిటీష్ వారి హయాంలో చూపిన ప్రతిభకు తగ్గట్టుగానే రెజిమెంట్ పెట్టారని, ఒక సామాజిక పోరాటం కోసం తమ జాతి వారు భీమా కోరే గావ్ పోరాటంలో రాజీలేని పోరాటం చేసి, దాదాపుగా 500 మదంఇకి పైగా యువకులు ప్రాణత్యాగానికి సిద్ధ పడ్డ జాతిని ఒక జాతి చరిత్రపై కనీస అవగాహన లేని



కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడి కుమారస్వామి చేసిన వ్యాఖ్యలను ఎలా సమర్పించుకుంటారని వారు నిలదీశారు. అవగాహన లేకుండా తమ సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కుమారస్వామి బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో దుర్గం రాజేష్, దుర్గం ఎల్లయ్య, జువ్వాడి తిరుపతి, గొల్ల రాయమల్లు, దుర్గం నర్సయ్య, టేకుమట్ల ప్రభాకర్, ముడిమడుగుల రాజన్న, దుర్గం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కించపరిచినట్లు భావించవద్దు... అలా భావిస్తే నేను విచారం వ్యక్తం చేస్తున్నా... ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడి కుమారస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన మాటలు తమను అంతగా బాధిస్తే వ్యాఖ్యలు వాపస్ తీసుకుంటానని, దళిత వర్గాలు ఐక్యతతో ఉండాలని తాను కోరుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

# పెండింగ్ జీతాలను వెంటనే మంజూరి చేయాలి

## డిఆర్‌డిఓకు వినతి

***ఖమ్మం,మార్చి26, ప్రభాతవార్త:-***
మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సాంకేతిక సహాయకులు బిఎఫ్‌టిలకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల జీతాలను మంజూరి చేయాలని ప్రతి నెల1వతేదిన జీతాలు చెల్లించాలని కోరుతూ ఖమ్మంజిల్లా సాంకేతిక సహాయకుల సంఘం అధ్యక్షులు పగిడపల్లి మనోహర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌డిఓఆర్ సన్యాసయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ స్పందిస్తూ మీ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ నజీర్, గౌరవ సలహాదారులు మద్దాలి శ్రీనివాస్, కోశాధికారి ఆదుర్తిరమేష్, ఉపాధ్యక్షులు దండాల నరసింహారెడ్డి, జాయింట్ సెక్రటరీలు బి.డేవిడ్‌రాజు, ఎల్ నాగరత్నం, ప్రచార కార్యదర్శిలు సపావత్ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు



పి.విజయలక్ష్మి, వేల్పుల ముత్తయ్య, ఎస్.గోపాల్, ఏ.సౌజన్య, సభ్యులు బంధం లక్ష్మినారాయణ, తుమ్మల ప్రవీణ్, ఉష, మమత, రాజు, చారి, హుస్సేన్, కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

**మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి**

# ప్రతిష్టాత్మకంగా చేపట్టే సివిల్ రైట్స్ డేలో పాల్గొనండి

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
జిల్లాలో సివిల్ రైట్స్ డేను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జిల్లా అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి శ్రీలంక సదయ్య జిల్లా కలెక్టర్‌కు గత నెల చేసిన విజ్ఞప్తి మేరకు ప్రత్యేక చొరవ తీసుకొని ఫిబ్రవరి 29న జిల్లాలోని 154 మండలాల్లో సివిల్ రైట్స్ డేను నిర్వహించారు. దానిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకత్వం ప్రత్యేకంగా తీసుకొని వివిధ గ్రామాల్లో నిర్వహించిన సివిల్ రైట్స్ డేలో పాల్గొని దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి విజయవంతం చేశారు. అదేవిధంగా ఈ నెల 30న శనివారం జిల్లాలోని 14 మండలాల్లో సివిల్ రైట్స్ డేను నిర్వహించేందుకు ఆయా గ్రామాల పేర్లను జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వెల్లడించారని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు తెలిపారు. ఇందులో ఓదెల మండలంలోని ఇందుర్తి, రామగిరిలోని లంక కేసారం, సుల్తానాబాద్‌లోని దుబ్బపేట్, ఎలిగేడులోని దూళికట్ట, జూలపల్లిలోని కాచాపూర్, ధర్మారంలోని బొమ్మిరెడ్డిపల్లి, మంథని, ముత్తారంలోని ఖమ్మంపల్లి, మంథనిలోని ఉప్పట్ల, పాలకుర్తిలోని జయ్యారం, కాల్వశ్రీరాంపూర్‌లోని వెన్నంపల్లి, పెద్దపల్లిలోని తురకల మద్దికుంట, రామగుండంలోని పోరట్‌పల్లి, అంతర్గాంలోని సోమనపల్లి, కమాన్‌పూర్‌లోని లింగాలలో నిర్వహించనున్నట్లు వివరించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘానికి నాయకత్వం వహిస్తున్న మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు సివిల్ రైట్స్ డేలో పాల్గొని ఆయా గ్రామాల్లో, మండలాల్లో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు



**ఎలిగేడు, ప్రభాతవార్త :**
ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గురువారం పోచమ్మ బోనాలు నిర్వహిస్తున్నట్లు రెడ్డి సంఘం చైర్మన్ బద్దం మల్లారెడ్డి తెలిపారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే పోచమ్మ బోనాలకు రెడ్డి కులస్థులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఉచిత కోచింగ్ కోసం ధృవీకరణ పత్రాల పరిశీలన

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 26 – ప్రభాతవార్త:**
ఎస్సీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో గ్రూప్ 1, గ్రూప్2, గ్రూప్3కి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ అనసూయ, ఏఎస్‌సీడబ్ల్యూ లక్ష్మణరావు, శివ భాస్కర్, ఆఫీస్ సిబ్బంది దగ్గరుండిఅభ్యర్థుల ధృవీకరణపత్రాలను పరిశీలించారు. 30 మంది విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలించారు. ఈ ప్రక్రియలో ఎంపికైన విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. స్థానిక కొత్తగూడెం అంబేద్కర్ భవన్‌లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరిగింది.



# క్షయవ్యాధి నివారణకు పూర్తి వైద్యం అందుబాటులో ఉంది

## మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 26 (ప్రభాతవార్త)

ప్రజలలో క్షయ వ్యాధిపై పూర్తి అవగాహనను పెంపొందించాలని మండల వైద్యా ధికారి డాక్టర్ పుష్పలత అన్నారు. ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలపరిధిలోని లింగగిరిలో క్షయవ్యాధి నిర్మూలన ర్యాలీ అనంతరం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ క్షయవ్యాధిని పూర్తిగా నివారించేందుకు ప్రభావవంతమైన చికిత్స అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు. క్షయవ్యాధిని కొందరు కళంకంగా భావిస్తున్నారని ఈ భ్రమను పోగొట్టాలన్నారు. మన చుట్టుపక్కల రెండు వారాలకు మించి దగ్గు, రాత్రివేళల్లో చెమటలు పట్టడం, బరువు తగ్గటం, ఆకలి మందగించడం, తెమడలో రక్తజీరలు వంటి లక్షణాలు కలిగినటువంటి వారు ఉంటే వారిని మీ దగ్గరలోని ఆరోగ్యకేంద్రాన్ని స ందర్శించి పరీక్షలు చేయించుకోవాలని సూచించాలన్నారు. ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఉచిత మందులు,



రోగులకు పోషకాహార నిమిత్తం నెలకు రూ.500లు వారి చికిత్స కాలంలో ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో పద్మ, హెచ్‌ఈవో గజగంటి ప్రభాకర్, ఎస్‌టిఎస్ మమత, ఇందిరాల రామకృష్ణ, యు.శ్రీనివాస్, ల్యాబ్ టెక్నిషియన్ రమేష్, ఆరోగ్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 26 (ప్రభాతవార్త)



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాయపడిన వ్యక్తికి పరామర్శ

మఠంపల్లి మార్చి 26 (ప్రభాతవార్త)



మండలంలోని గ్రామపంచాయితీలో పంప్ ఆపరేటర్‌గా పని చేస్తున్నటువంటి రాయిరాల చిన బాలశౌరికి అనారోగ్య కారణాలతో వెన్నెముకకు శస్త్ర చికిత్స చేయించుకోవడం జరిగింది. మంగళవారం సిఐటియు జిల్లా కమిటి సభ్యులు సయ్యద్‌రన్‌మియా, మఠంపల్లి మండల అధ్యక్షులు ఇంటి రవి, పలువురు గ్రామపంచాయితీసిబ్బంది ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. పండ్లు అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైసయ్య, దేవదానం, గురవారెడ్డి, రహీం, సంతోషం, సామ్రాజ్యం, వినోద్, రాకేష్, ప్రభాకర్, చార్లెస్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పసుపు కుంకుమ ఊరేగింపు మహోత్సవం

మఠంపల్లి మార్చి 26 (ప్రభాతవార్త)



మండలంలోని బక్కమంతులగూడెంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి ఆలయంలో పసుపు కుంకుమ ఊరేగింపు మహోత్సవ కార్య క్రమం కన్నులపండువగా జరిగింది. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ నాగేశ్వరరావు దంపతులను పలువురు ఘనంగా సన్మానించారు. చింతారెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కులమతాలకతీతంగా ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవడం హర్షించదగ్గవిషయమన్నారు. కోలాటం వేసే మహిళలకు చీరెలను బహుకరించారు. ఎంపిటిసి చింతారెడ్డి నాగిరెడ్డి, నర్సింహారావు, పూర్ణచందర్‌రావు, బోగాల వీరారెడ్డి, సీతారాంరెడ్డి, గునగంటి వీరస్వామి, నిమ్మల బొర్రయ్య, ముడెం ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీఆంజనేయస్వామివారికి పంచామృత అభిషేకాలు

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 26 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీవేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి వారి పంచామృత అభిషేకాలు మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ఈవో ఎంపి.లక్ష్మణ్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకు లచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, నారికేళం, పులిహోర, పూలదండలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివారి పూజా కార్యక్రమానికి సహకరించిన కొత్త ప్రవీణ్‌కుమార్ గుప్త, నారపురాజు రంగనాయకమ్మ, గండెల వెంకటనారాయణ, అయ్యదేవర అరుణశ్రీ, కీత నర్సింహారావు, కం చిరాజు సాయి శ్యామ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముదుంబై హరీ షకుమారాచార్యులు, మనోహరాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధపోరాట యోధుడు ధర్మభిక్షం

## -కల్లుగీత పనివారల సంఘం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 26 (ప్రభాతవార్త)

తెలంగాణ సాయుధపోరాట యోధుడు, పేద, బడుగువర్గాల హక్కుల పోరాటయోధుడు కామ్రేడ్ ధర్మభిక్షం అని కల్లుగీత పనివారల సంఘం రాష్ట్ర నాయకులు పాలకూరి బాబు అన్నారు. కామ్రేడ్ ధర్మభిక్షం 13వ వర్ధంతిని హుజూర్‌నగర్ పట్టణంలో కల్లుగీత పనివారల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు పాలకూరి బాబు మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పట్ల అవగాహన ఉన్న గొప్ప నాయకుడు ధర్మభిక్షం అన్నారు. కల్లుగీత పనివారల సమస్యల సాధనకు దేశవ్యాప్తంగా సంఘాలను స్థాపించి పోరాటాల ద్వారా వారి సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించడంలో ఆయన పాత్ర ఉందన్నారు. ఆయన ఆశయసాధన కోసం కల్లుగీత పనివారల సంఘం నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో దొంతగాని సత్యనా రాయణ, బెల్లంకొండ చిరంజీవి, సోమగాని క్రిష్ణ, చెన్నగాని సైదులు,



చెన్నగాని లింగయ్య, గుండు పాపులు, బాలెబోయిన సత్యనారాయణ, నర్సింగ్ కాశయ్య, క్కడపు లింగయ్య, సత్యనారాయణ, శంకర్, నర్సయ్య, నాగార్జున, ధనమూర్తి, పెద్దోడు తదితరులు పాల్గొన్నారు.

# రమేష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్,26,మార్చి,(ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన కార్పోరేషన్ చైర్మన్ నియామకాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన పటేల్ రమేష్ రెడ్డిని ధర్మపురం గ్రామానికి చెందిన మాజీ కోఆప్షన్ సభ్యులు కోరాటి వెంకటేశ్వర్లు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరికి చెందిన లక్ష్మి ఇండస్ట్రియల్ వర్క్స్ ప్రొప్రైటర్ నకిరేకంటి కృష్ణ,పలువురు ఉన్నారు.

# గురుకుల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, జెర్సీల పంపిణీ

నేరేడుచర్లటౌన్ మార్చి 26 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో బిసి గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, జూనియర్ ఖోఖో జెర్సీలను సోనియా సక్రు సేవాసమితి ఎంఈవో మిర్యాలగూడ వారు ఉచితంగా పంపిణీ చేశారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచిగా పరీక్షలు రాసి 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించి అటు తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటప్పయ్య, ఉపాధ్యాయుల బృందం,



మరియు అడ్వకేట్ శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- మొదటి దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధి కింద పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలు, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలు, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 160 పోలింగ్ కేంద్రాలు, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ధర్మారంకు సంబంధించి 53 పోలింగ్ కేంద్రాలు, మొత్తం 763 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపిఓలను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 20శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 916 మంది ప్రిసైడింగ్ అధికారులు, 916 మంది సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 1832 మంది ఓపిఓలకు సంబంధించి పారదర్శకంగా ఎన్ఐసి హైదరాబాద్ రూపొందించిన సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్ మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ బి.లింగయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఈడిఎం కవిత, ఎస్ఓ అజీం, నెట్వర్కింగ్ ఇంజనీరింగ్ రమేష్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, మార్చి 26, ప్రభాతవార్త :** జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎన్ఐసిసి హాల్‌లో సంబందిత అధికారులతో కలిసి ఎన్ఐసి రూపొందించిన సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 560 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో 674 ప్రిసైడింగ్ అధికారులు, 674 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1348 ఓపిఓలు మొత్తం 2696 మందిని కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శనాల ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాసచారి, డిఈఓ డిఎం శ్రీనివాస్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డివిజి



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని వరంగల్ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ డివిజి సుభాషిణి మంగళవారం తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డు రూమును, కంప్యూటర్ విభాగాన్ని, పలు రికార్డులను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉంటే సబ్ రిజిస్టర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని, వార్షిక తనిఖీల్లో భాగంగా కార్యాలయాన్ని తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఆమె వెంట సబ్ రిజిస్టర్ చెర్ల సురేంద్ర బాబు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా లైసెన్స్ కలిగిన తుపాకులను సరెండర్ చేయాలి

- పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని లైసెన్స్ కలిగిన తుపాకులను వెంటనే సరెండర్ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో పోలీసు శాఖ ఈ మేరకు చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఆయుధాల చట్టం 1959 సెక్షన్ 21 ప్రకారం కమిషనరేట్ పరిధిలో నివసిస్తూ, లైసెన్స్ తుపాకులు కలిగి ఉన్న వారంతా సమీపంలోని పోలీస్ స్టేషన్లకు డిపాజిట్ చేయాలని, ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా, ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సందర్భంగా ముందస్తుగా ఆయుధాలు డిపాజిట్ చేయాలని, అలా చేయని వారిపై కేసులు పెట్టేందుకు వెనుకాడమని హెచ్చరించారు. డిపాజిట్ చేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి జూన్ 07, 2024న తీసుకోవచ్చని తెలిపారు. ఈ విషయంలో జాతీయ బ్యాంక్‌లు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేసే భద్రతా సిబ్బంది, గార్డ్ డ్యూటీలో ఉన్న వారికి మినహాయింపు ఉంటుందని తెలిపారు.

## స్టడి సర్కిల్ భవనాన్ని సత్వరమే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న స్టడి సర్కిల్ భవనాన్ని సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న తెలంగాణ స్టడి సర్కిల్ భవనాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి 03 అంతస్తుల భవనంను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పనులను వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** లోకసభ ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని సిరిసిల్ల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్,అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో సెక్టార్,పోలీసు అధికారులతో సమీకృత కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్,పోలీసు అధికారులు తమ పరిధిలో పోలింగ్ స్టేషన్లను బీఎల్ఓ లేదా గ్రామ ప్రత్యేక అధికారులతో కలిసి వెంటనే సందర్శించాలని సూచించారు.పోలింగ్ స్టేషన్లలో సౌకర్యాలు పరిశీలించాలని ఆదేశించారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ప్రాంతలను పరిశీలించాలని తెలిపారు.సంఘ విద్రోహ పనులు చేసే వ్యక్తులు ఉంటే వారి పూర్తి వివరాలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలింగ్ తక్కువ నమోదైన కేంద్రాల వివరాలు తమ వద్ద ఉండాలని తెలిపారు. ఎన్నికలకు ఒక రోజు ముందు ఎన్నికల రోజు చేపట్టాల్సిన విధులపై అవగాహన కల్గియుండాలని అన్నారు. పోలింగ్ రోజు ఉదయం నిర్వహించే మాక్ పోలింగ్,పోలింగ్ ముగిసిన అనంతరం చేయాల్సిన పనులపై తెలిపారు. అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా,సీవిజిల్ ,సువిధ ఇతర ఎన్నికల యాప్‌ల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖరరెడ్డి, ఆర్డిఓ రమేష్, ఎమ్మార్వో షరీఫ్ మోహినొద్దీన్, సెక్టోరియల్,పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ చాయ్‌పత్తి చలామణి

- గుట్టు చప్పుడు కాకుండా గ్రామాల్లో జోరుగా విక్రయాలు
- కామారెడ్డి,ఎల్లారెడ్డిపేట నుంచి సరఫరా
- ప్రజల ఆరోగ్యాలతో అడుకుంటున్న వైనం
- చోద్యం చూస్తున్న అధికారులు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** నకిలీ వస్తువుల విక్రయాలకు అడ్డగా గ్రామాలను వ్యాపారులు ఎంచుకుంటున్నారు. తక్కువ ధరలకు, ఎక్కువగా వస్తువులు దొరకడంతో ప్రజలు వాటిని గుడ్డిగా తీసుకోని మోసపోతున్నారు. అలాంటిదే గ్రామాల్లో నకిలీ చాయ్‌పత్తి విక్రయాలు జోరందుకుంటుంది. కేవలంలో ఒక పేపర్‌లో ప్యాక్ చేసిన చాయ్‌పత్తి, కిలో, అరకిలో,పావుకిలోల చొప్పున ఇంటింటికి తిరిగి, విక్రయిస్తున్నారు. అంతేకాకుండా క్రెడిట్ పై చాయ్‌పత్తి అమ్మకాలు చేపట్టడంతో, ప్రజలు మరింత కొనుగోలు చేపడుతున్నారు. మార్కెట్‌లో వివిధ రకాల కంపెనీల చాయ్‌పత్తి ఉన్నప్పటికి, కేవలం ఎలాంటి పేరు లేకుండా పేపర్‌లో ప్యాక్ చేసి, తక్కువ ధరకు విక్రయించే చాయ్‌పత్తిని ప్రజలు కొనుగోలు చేసేందుకు మక్కువ చూపుతున్నారు. అయితే ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఫుడ్ సెఫ్టీ, స్టాండర్డ్ అథార్టీ ఆఫ్ ఇండియా వారి అమోదం పొందిన బ్రాండ్‌లను మాత్రమే మార్కెట్‌లో విక్రయాలు చేపట్టాల్సి ఉంటుంది. అలాంటి నిబంధనలు పాటించకుండా కోనరావుపేట మండలంలోని ధర్మారం, మల్కపేట, నిజామాబాద్, కోనరావుపేట, శివంగాళవల్లి, ఎగ్లాస్‌పూర్ గ్రామాల్లో విక్రయాలను చేపట్టారు. ఈ నకిలీ చాయ్‌పత్తి కామారెడ్డి జిల్లా నుంచి ఎల్లారెడ్డిపేట మీదుగా మండలానికి తీసుకవచ్చి విక్రయిస్తున్నారు. వివిధ బ్రాండ్‌లకు చెందిన కంపెనీలకు భారత ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తూ, వ్యాపారం చేసుకుంటుంది.కానీ ఇక్కడ మాత్రం వ్యాపారులు ప్రభుత్వ ఖాజానాకు గండి కొట్టడమే కాకుండా ప్రజల ఆరోగ్యంతో చెలగాటమడుతున్నారు. కాగా వీటిని నియంత్రించాల్సిన సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఈ వ్యాపారాలు మండలంలో జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి, నకిలీ చాయ్‌పత్తి విక్రయాలను అరికట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.